
అనుదినం జనస్వరం
# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
## నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 26 మార్చి 2023


## సోమయ్య మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ-తిరుమలగిరి
మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో మార్కెట్ యార్డ్ సీనియర్ హమాలీ మాజీ మేస్త్రి కందుకూరి సోమయ్య శనివారం మృతి చెందడంతో వారి నివాసంలో భౌతికకాయానికి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కందుకూరి లక్ష్మయ్య, సురేష్, శంకర్, పొట్టిపాక నాగరాజు ఉన్నారు.

## చింతలకుంటతండాలో 'కంటివెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి
మండలపరిధిలోని చింతలకుంట తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్, కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమంలో అంధత్వ నివారణచర్యలో బాగంగా వైద్య, ఆరోగ్య శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 ఏండ్లు పైబడిన అవసరం ఉన్న వారికి ఉచిత మందులు,కళ్లద్దాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన,సర్పంచ్ జాటోతు రవినాయక్,సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, క్యాంప్ డాక్టర్ సమతారాణి, సూపర్‌వైజర్ రామచంద్ర, లలిత, పంచాయతీ కార్యదర్శి వట్టె సురేష్, ఉప సర్పంచ్ భాషానాయక్, సరిత, వెంకటమ్మ, రజిత, ఎల్లేష్ పాల్గొన్నారు.

# కోదాడలో కదంతొక్కిన ఎర్రదండు





- జోరుగా బైక్‌ర్యాలీ
- ఆకట్టుకున్న కళాకారుల ఆటపాటలు

నవతెలంగాణ-కోదాడరూరల్
కోదాడలో ఎర్రదండు భారీబైక్ ర్యాలీతో కదం తొక్కింది.శనివారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జన చైతన్యయాత్రకు ఘనస్వాగతం పలికారు.వందల మంది బైక్ ర్యాలీతో రావడంతో పట్టణమంతా ఎరుపుమయమైంది. పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్‌లో జన చైతన్య యాత్రకు టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు.రంగా థియేటర్ చౌరస్తా వద్ద పట్టణ కార్యదర్శి ముత్యాలు ఆధ్వర్యంలో జరిగిన సభలో కళాకారుల ఆధ్వర్యంలో జన చైతన్యం కోసం ఆడిన ఆటపాటలు అందర్ని అలరించాయి.

**బీజేపీని గద్దె దింపే సమయం ఆసన్నం**
**సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**
బిజెపిని గద్దే దింపే సమయం ఆసన్నమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో సీపీఐ(ఎం)పట్టణ అధ్యక్షులు ముత్యాలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనచైతన్య యాత్రలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ జన చైతన్య యాత్రకు సీపీఐ తరపున సంఘీభావం తెలియజేస్తున్నానన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు రూ.70 వేల లక్షల కోట్లు స్విస్ బ్యాంకులో ఉన్నాయని అన్నారన్నారు.ప్రతిపేదవాడి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పాడన్నారు. వెంటనే దాన్ని మరిపించడం కోసం నల్లడబ్బును రద్దు చేయాలని, అనేకమంది వద్ద నల్లడబ్బు ఉందన్న అంశాన్ని తెరమీదకు తీసుకువచ్చాడన్నారు. దీంతో అనేక మంది పేదవారు చనిపోయారే తప్పా ధనికులు ఇబ్బంది పడలేదన్నారు.అంతేకాకుండా కొత్త డబ్బు తయారు చేయడానికి



రూ.20 వేల కోట్లు ఖర్చు చేశాడని ఘాటుగా విమర్శించారు.దేశం మొత్తం ఒకే పన్ను విధానం జీఎస్టీని తీసుకువచ్చాడన్నారు. సామాన్యుల పైన భారం పడదన్నాడని, ఆనాడే కమ్యూనిస్టు పార్టీలు జీఎస్టీని అమలు చేయవద్దని



చెప్పినా వినలేదన్నారు.ఇప్పుడు పేదల పరిస్థితి ఏంటో మీరే చూస్తున్నారన్నారు.గ్యాస్, డీజిల్,పెట్రోల్‌ను జీఎస్టీ కిందకు తీసుకురాని పరిస్థితి నెలకొన్నదన్నారు.ఈ విధంగా సంపదను ధనికులకు దోచి పెడుతున్నాడని దుయ్యబట్టారు.పేదలకు సబ్సిడీలు ఎత్తివేస్తున్నాడని మొత్తం ప్రధాని అంబాని,అదానిలకు దోచిపెడుతున్నాడని విమర్శించారు. ఇలాంటి దుశ్చర్యలను ఎండగట్టడం కోసమే కమ్యూనిస్టు పార్టీలు ఈ రాష్ట్ర ప్రజలను చైతన్యం చేసి బీజేపీని గద్దె దించే వరకు పోరాటం చేస్తామన్నారు.

**బీజేపీ ప్రభుత్వానికి మహిళలపై చిన్నచూపు ఉంది**
**సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శివర్గసభ్యురాలు మల్లు లక్ష్మీ**
కేంద్రంలోని బీజేపీ పభుత్వానికి మహిళలపై చిన్న చూపు ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు.చైతన్య యాత్ర లక్ష్యం ప్రజాస్వామ్యం పైన, లౌకికవాదంపైన, ఫెడరల్ వ్యవస్థ పైన కేంద్ర ప్రభుత్వం దాడి జరుగుతా ఉందన్నారు.ఈ దాడి కి వ్యతిరేకంగా జన చైతన్య యాత్ర జరుగుతుందన్నారు.మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు మునుగోడులో ఏ విధంగా బుద్ధి చెప్పారో అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను మేల్కొనడం కోసమే ఈ యాత్ర కొనసాగిస్తున్నామన్నారు.2014 ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిందితప్ప ప్రజలకు ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు.ధరలు తగ్గిస్తానని ధరలు తగ్గించలేదని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచింది అన్నారు.ప్రతి ఇంటికి హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకువస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తాననని ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు.వాళ్లకు సంబంధించిన బిల్లుల్ని వ్యవసాయ చట్టాన్ని, జాతీయ నూతన విద్యావిధానాన్ని కూడా పార్లమెంట్‌లో చర్చ లేకుండా తీసుకువచ్చారని విమర్శించారు. రాష్ట్రాలలో సంప్రదించకుండా వారు బిల్లులను పాస్ చేశారన్నారు.మహిళా బిల్లు రిజర్వేషన్‌కు వచ్చే సరికి ఏకభిప్రాయ సాధన అని మాట్లాడుతున్న పరిస్థితి ఉందన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయని పరిస్థితి నెలకొన్నదన్నారు.కేంద్ర ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నిస్తే వారిపై, భిన్నభిప్రాయాలు చెప్పే వారిపై దాడులు జరుగుతున్నాయన్నారు.ఫన్ సారే గానీ, గౌరీ లంకేష్ పేపర్‌లో భిన్నభిప్రాయాలు వస్తే ఇంటికి వచ్చి చంపేసిన పరిస్థితి నెలకొన్నదన్నారు.సాయిపల్లవి విరాటపర్వం సినిమాలో హీరోయిన్‌పై బూతులు తిడుతూ మెసేజ్‌లు పెడుతున్న పరిస్థితి నెలకొన్నదన్నారు.ఇదంతా తెలియడం కోసమే జన చైతన్య యాత్ర చేపట్టామని స్పష్టం చేశారు.భవిష్యత్‌లో ప్రజాతంత్రవాదులు, లౌకికవాదులంతా బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు కలిసిరావాల్సిన పరిస్థితి ఉన్నదన్నారు.అన్ని శక్తులు కలిస్తేనే బీజేపీని ఓడించగలుగుతామన్నారు.బీజేపీ ప్రభుత్వానికి మహిళలపై చిన్న చూపు ఉందని, మహిళలపై దాడులు జరుగుతున్నా పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు.మహిళలను ఉద్యమాల్లో భాగం చేయడం కోసమే ఈ యాత్ర కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వర్‌రావు,సూర్యాపేట జిల్లా కార్యదర్శివర్గసభ్యులు బి్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోటరమేశ్, వ్యకాస జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, వ్యకాస జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, వెలది పద్మావతి, సోమపంగు రాధాకృష్ణ, పట్టణ నాయకులు దాసర శ్రీనివాస్,కుక్కడపు నలిని, కాసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**జన చైతన్యయాత్రకు టీడీపీ సంఘీభావం**
కోదాడకు చేరిన జన చైతన్యయాత్రకు ఖమ్మం క్రాస్‌రోడ్‌లో టీడీపీ ఆధ్వర్యంలో శనివారం సంఘీభావం తెలిపారు. ఘనస్వాగతం పలికారు.ఆ పార్టీ మాజీ రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు, నంబూరు సూర్యంలు పూలమాలలు వేసి వారిని ఆహ్వానించారు. అనంతరం ఖమ్మం క్రాస్‌రోడ్ లోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు ఉపగండ్ల శ్రీను, మైనార్టీ నాయకులు హబీబ్, ఉన్నాం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్యయాత్రకు అపూర్వస్పందన



- యాత్రకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- ప్రధాన రహదారిపై అలరించిన మోటార్ సైకిల్ ర్యాలీ
- బీజేపీ విధానాలను ఎండగట్టిన నాయకులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్/మఠంపల్లి
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ప్రజలకు తెలియజేసి చైతన్యపరిచేందుకు సీపీఐ(ఎం) చేపట్టిన జన చైతన్య యాత్ర శనివారం 9వ రోజు హుజూర్‌నగర్ పట్టణానికి చేరుకుంది.ఈ యాత్రకు ప్రజల నుండి భారీ స్పందన లభించింది.ఊహించని రీతిలో ప్రజలు జన చైతన్యయాత్రలో పాల్గొని నాయకులకు స్వాగతం పలికారు.సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక పొట్టిశ్రీరాములు సెంటర్ నుండి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వరకు ప్రధాన రహదారిపై మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కోదాడ నుండి హుజూర్‌నగర్‌కు వచ్చిన యాత్రకు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు.మహిళల డప్పు చప్పుల నడుమ ప్రధాన రహదారిపై జన చైతన్యయాత్ర ర్యాలీగా కొనసాగింది. పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అనుబంధ సంఘాల వారు ఎర్రచొక్కాలు ధరించి జెండాలు చేతబూని పట్టణంలో సందడి చేశారు.దీంతో పట్టణ ఆసాంతం జన చైతన్యయాత్ర గురించి చర్చించుకున్నారు.కాగా స్థానిక పాత బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన బహిరంగ సభకు పార్టీ నాయకులు,కార్యకర్తలతో పాటు వివిధ వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చారు.సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ,పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర ఐద్వా కార్యదర్శి మల్లు లక్ష్మీ,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు



నాగార్జునరెడ్డి లు ప్రసంగించారు .కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలను ప్రజలకు వివరించి కేంద్రంలో జరుగుతున్న ప్రజాస్వామిక



నిర్ణయాలు మనువాద సిద్ధాంతాల అమలు తదితర అంశాలను ప్రజలకు వివరించగా ప్రజల నుండి భారీ స్పందన లభించింది.దేశంలోని వివిధ రాష్ట్రాల్లో బీజేపీ పాలకులు



అవలంబిస్తున్న తీరుతెన్నులను ఇప్పటికే జరిగిన సంఘటనలతో వివరించగా సభకు హాజరైన ప్రజలు బీజేపీకి వ్యతిరేకంగా నినందించారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పట్టణం నుండి తరలివచ్చిన ప్రజలు బీజేపీ విధానాలను తిప్పి కొట్టాలని చర్చించుకున్నారు.కాగా పట్టణంలో జన చైతన్య యాత్ర స్వాగత తోరణాలు, జెండాలు,బ్యానర్లు ప్రధాన రహదారి వెంట ఏర్పాటు చేయగా చూపరులను ఆకట్టుకున్నాయి. కాగా పట్టణానికి చెందిన సీపీఐ రాష్ట్ర ,పట్టణ నాయకులు సభా వేదిక వద్దకు తరలివచ్చి సంఘీభావం తెలపడంతో పాటు జన చైతన్యయాత్రలో పాల్గొన్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఇతర నాయకులను పూలమాలలతో సన్మానించారు.సభ జరిగిన ఆసాంతం సభకు హాజరైన ప్రజలు పూర్తిస్థాయిలో నాయకుల ప్రసంగాలను వినడం జరిగింది.సీపీఐ(ఎం)చేపట్టిన జన చైతన్య యాత్ర ప్రజలను



తప్పక చైతన్య పరుస్తుందని బీజేపీ విధానాలపై పార్టీ చేస్తున్న పోరాటం తప్పక సఫలం అవుతుందని పట్టణానికి చెందిన పలువురు విద్యావంతులు, మేధావులు,బీజేపీ మినహా వివిధ పార్టీల నాయకులు చర్చించుకున్నారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పట్టణ కార్యదర్శి నాగారపు పాండు అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శులు



పోసనబోయిన హుస్సేన్, షేక్ యాకుబ్, బాలు నాయక్, వట్టెపు సైదులు, సుందరమౌలేశ్వర్‌రెడ్డి, అనంత ప్రకాష్, కౌన్సిలర్



త్రివేణి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, పాండునాయక్,యోనా, మురళి, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, చిన్నం వీరమల్లు, వెంకట నారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలభివృద్ధికి దివిస్ పరిశ్రమ సహకారం అభినందనీయం

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
- దివిస్ సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్
గ్రామాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులతో దివిస్ పరిశ్రమ చేస్తున్న సహకారం అభినందనీయమని మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం ఆరెగూడెం, అంకిరెడ్డిగూడెం, లింగోజిగూడెం గ్రామాల్లో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చేసే అభివృద్ధి పనులకు తోడ్పాటుగా పరిశ్రమల యజమానులు సహకారం అందించడంతో



గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన వేగవంతం అవుతుందని చెప్పారు. ఆరెగూడెం గ్రామంలో దివిస్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు రూ.3,33 కోట్లతో సిసి రోడ్లు, గ్రామ చెరువు కూడికతీత, ఆరెగూడెం నుండి గొల్లగూడెం వెళ్లే రోడ్డు బీటీ రోడ్డుగా వేయడానికి కేటాయించింది. అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లేడుచేల్క గ్రామానికి వెళ్లడానికి రోడ్డు నిర్మాణం కోసం రూ. 89 లక్షల రూపాయలు నిధులు సమకూర్చింది. లింగోజిగూడెం గ్రామంలో సిసి రోడ్లు వేయడానికి రూ. 49 లక్షల సిఎస్ఆర్ నిధులు కేటాయించినట్లు దివిస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ తెలిపారు.దివిస్ పరిశ్రమ ఇచ్చిన సిఎస్ఆర్ నిధులతో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపనలు చేయడం ఏంటని ఆరెగూడెం గ్రామంలో బీజేవైఎం కార్యకర్తలు ఎమ్మెల్యే కారును అడ్డగించి నిరసన తెలిపారు. గ్రామ సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి వారికి సర్ది చెప్పడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి, బచ్చు రామకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ జాల మమత,చందన,బోయ యాదయ్య,వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి,మాజీ సర్పంచ్ జాల మల్లేష్, సుర్వి మల్లేష్,వార్డు సభ్యులు మునుగాల చింటు రెడ్డి,వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు కొలను ఆగిరెడ్డి, పీసాటి సతీష్ రెడ్డి,సామ భూపాల్ రెడ్డి,జి.రమేష్,విజయ్, నర్సింహ, దివిస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## చిరుధాన్యాలతో సంపూర్ణఆరోగ్యం

- జిల్లా సంక్షేమ అధికారి జ్యోతిపద్మ

నవతెలంగాణ-పెన్‌పహాడ్
చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా సంక్షేమ అధికారి జ్యోతిపద్మ అన్నారు.పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా



సూర్యాపేట(అర్బన్) ప్రాజెక్ట్ పరిధిలో గల పెన్‌పహాడ్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో నందు టి-3 (టెస్ట్, టాక్, ట్రీట్)లో భాగంగా బాలికలకు శనివారం హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు.అనంతరం చిరుధాన్యాలు వలన కలుగు లాభాల గురించి, పౌష్టికాహారం ప్రాముఖ్యత గురించి పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి ఆసియాజబీన్, సీడీపీఓ కిరణ్మయి, తహసీల్దార్ శేషగిరిరావు, మండల వైద్యాధికారి స్రవంతి, సూపర్వైజర్లు నీలకంఠం ఉపేంద్ర, వీరమ్మ, పోషణాభియన్ సభ్యులు కృష్ణ, రాము, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.



## మతతత్వ శక్తుల నుండి దేశాన్ని కాపాడాలి



- కామళ్ళ మాణిక్యం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్
దేశంలో కేంద్రంలోని ప్రభుత్వం మతతత్వాన్ని పెంచిపోషిస్తుంది.ప్రజాస్వామ్యాన్ని మంట కలుపుతుంది.రాజకీయంగా సంఘ బలం, అర్థబలాన్ని ప్రదర్శిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుంది.ఈ జన చైతన్య యాత్ర ప్రజలను మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతతత్వ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ దేశంలో లౌకికవాదానికి భంగం కలగకుండా ప్రజలను చైతన్యం చేయాలి.



**ఇష్టానుసారంగా ధరలు పెంపు**
**ఇందిరాల త్రివేణి-14వ వార్డు కౌన్సిలర్**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇష్టానుసారంగా పెట్రోల్, డీజిల్ , గ్యాస్ ధరలను పెంచుతూ పోతుంది.వీటి ప్రభావం నిత్యావసర సరుకులపై పడుతుంది.అదేవిధంగా మహిళలపై పలు రాష్ట్రాలలో హత్యలు, లైంగికదాడులు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ఈ జనచైతన్య యాత్ర మహిళలను చైతన్యవంతం చేయాలి.

## వీర జవాన్ వీవీబి.రెడ్డి దశదినకర్మకు ఎమ్మెల్యే హాజరు

నవతెలంగాణ -బొమ్మలరామారం
మండల కేంద్రానికి చెందిన వీర జవాన్ వీవీబి.రెడ్డి శనివారం రంగాపూర్ గ్రామంలోని సూర్య ఫంక్షన్ హాల్ లో జరిగిది. దశదినకర్మకు ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వీవీబి.రెడ్డి తండ్రి నరసింహారెడ్డిని ఆయన సతీమణి స్పందన రెడ్డిని పరామర్శించారు. ఆయన కూతురుతో కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బోనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్‌కుశాంగల సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ గూదే బాల్ నరసింహ, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు కట్ట శ్రీకాంత్ గౌడ్, బోనం కూర మల్లేశం, మైలారం రామకృష్ణ, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గణేష్ ముదిరాజ్, కొండోజు ఆంజనేయులు, ఉప సర్పంచ్ జూపల్లి భరత్, కురుమళ్ళ



ఈశ్వర్ గౌడ్,సర్పంచ్ సునావత్ అశోక్ నాయక్, మధుసూదన్ రెడ్డి, చీర్ల రాజేశ్వరి యాదవ్, బండి మహేష్ గౌడ్, కుక్కదువు ఉపేందర్, కేంసారం రవి, బేతాళ పాండు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## విశాలభారతి ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల వితరణ

**మోతె:** 2000- 2001 చౌటుప్పల విశాల భారతి పూర్వ విద్యార్థులు అనాథపిల్లలకు రూ.30 వేలు వితరణ చేశారు.ఇటీవల మండలపరిధిలోని రాంపురంతండా గ్రామస్తులు మామిళ్లగూడెం సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలకు వారి ఖాతాలో రూ.30 వేల జమ చేశారు.అట్టి ప్రతిని మామిళ్లగూడెం శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థలచైర్మెన్ ఎండి.జాన్‌మియా ఆపద బంధువుల ఫౌండేషన్ వీరబాబు చేతుల మీదుగా పిల్లల కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో విశాల భారతి పూర్వ విద్యార్థులు ఎస్.గణేష్, ఎ.లింగారెడ్డి, బి.గణేష్,సర్పంచ్ ఆంగోతు నాగునాయక్, ఎంపీటీసీ కవితమహేందర్,లక్ముడి,బి.రామదాసు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
ఆదివారం 26 మార్చి 2023



## పదవ తరగతి పరీక్షా కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని అధికారులు శనివారం తనిఖీ చేశారు. కేంద్రంను చీఫ్ కస్టోడియన్ మల్యాల యాదగిరి, డిపార్ట్మెంటల్ అధికారి మహమ్మద్ రఫీలు ఎగ్జామ్ హాల్లను పరిశీలించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద జరుగుతున్న మరమ్మతులను కాంట్రాక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. పాఠశాలలో కొన్ని అసౌకర్యాలు ఉన్న విషయాన్ని జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.

## ప్రభుత్వ భూమి గుర్తింపు సర్వే పనులు ప్రారంభం

నవతెలంగాణ చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో సర్వే నంబర్ 651 లో గల ప్రభుత్వ భూమి హద్దులు నిర్ణయించడానికి శనివారం సర్వే పనులు ప్రారంభించారు. చిట్యాల తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు సమక్షంలో నల్లగొండ జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడీ శ్రీనివాసులు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ మంచ్య నాయక్, సర్వేయర్లు మంజుల, నర్మద, ఆంజనేయులు, శ్రీనివాసులు భూమి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, జిట్ట బొందయ్య, దాసరి నరసింహ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలి

- ఆహార పదార్థాలు కల్తీ లేకుండా తనిఖీలు
- మద్యం షాపులు నియంత్రణలో ఉండే విధంగా చర్యలు
- జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో పండుగలను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 23 రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా మార్చి 30 న శ్రీ రామ నవమి, ఏప్రిల్ 6 న హనుమాన్ జయంతి, ఏప్రిల్ 7 న గుడ్ ఫ్రైడే, ఏప్రిల్ 9 న ఈస్టర్ పండుగల సందర్భంగా ఎస్పీ అపూర్వ రావు, అదనపు కలెక్టర్‌లు ఖుష్బు గుప్తా, భాస్కర్‌రావులతో కలిసి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ మాసం, శ్రీ రామ నవమి, హనుమాన్ జయంతి ఇతర పండుగలను శాంతియుత, ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ కలిసి పండుగ జరుపుకునే విధంగా సహకరించాలని, శాంతి కమిటీ సభ్యులు చేసిన సలహాలు, సూచనలు అనుసరించి పండుగల సందర్భంగా జిల్లా యంత్రాంగం వివిధ శాఖల ద్వారా అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, త్రాగు నీటి ఏర్పాటు, ఈద్గా, మసీదులు, ఖబరిస్తాన్‌ల వద్ద పిచ్చి మొక్కలు, పొదలు, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని, వీధి కుక్కలు, పందుల బెడద నియంత్రించి పట్టణం శివారుకు తరలించాలని మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు. పండుగల సందర్భంగా సబంధిత అధికారులు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. పట్టణంలో డబుల్ బెడ్ రూంల సమీపంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ పక్కన నాలుగు ఎకరాలు, కలెక్టరేట్ వెనుక నాలుగు ఎకరాలు ముస్లిం స్మశాన వాటికల కు ప్రభుత్వం కేటాయించిన భూమిలో హద్దులులో కాంపౌండ్ వాల్ నిర్మించాలని సభ్యులు డాక్టర్ ఏఏ ఖాన్, హఫీజ్ ఖాన్‌లు కలెక్టర్‌ను కోరగా మున్సిపల్, రెవెన్యూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పండుగల సందర్భంగా పాలు,నెయ్యి ఇతర పదార్థాలు కల్తీ లేకుండా తనిఖీ లు నిర్వహించాలి ఫుడ్ ఇన్స్పెక్టర్‌ను ఆదేశించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులు,బెల్ట్ షాప్ లు నియంత్రణ చేయాలని ఎక్సైజ్ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ శాంతి భద్రతలు సమస్య లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకునేలా పోలీస్‌శాఖ ద్వారా బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాత్రి పూట పోలీస్ గస్తీ, ముఖ్యమైన ప్రాంతాలలో పోలీస్ పికెట్‌లు ఏర్పాటు చేస్తామని, షాపులు రాత్రి సమయంలో ఉండే విధంగా పోలీస్‌శాఖ అధికారులకు సూచించారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చ గొట్టే, మత సామరస్యం భంగం కలిగించేలా, హింసను ప్రేరే పించేలా పోస్టులు పెట్ట రాదని ఎస్పీ కార్యాలయంలో సోషల్ మీడియా సెల్ ద్వారా నిఘా వుంచి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అబ్దుల్ ఖలీం, హషం, రఫీ ఇతర సభ్యులు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కేఆర్‌కే.ప్రసాద రావు, డీఎస్పీలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 27న నకిరేకల్‌కు జన చైతన్య యాత్ర

- బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ముదిరెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



ఈనెల 17న ప్రారంభించిన జన చైతన్య బస్సు యాత్ర 27వ తేదీన నకిరేకల్‌కు చేరుకుంటుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ స్థల ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. బీజేపీ మతోన్మాద, కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ మతసామరస్యం, సామాజిక న్యాయం కోసం ప్రజలను చైతన్యవంతులుగా చేస్తూ జనచైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మోడీ, అమిత్ షా నేతృత్వంలోని పాలన కార్పొరేటర్లకు లక్షల కోట్లు కట్టబెడుతూ పేద ప్రజలపై భారాలు మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్‌తో సహా నిత్యవసర ధరలు నాలుగు రెట్లు పెంచారని విమర్శించారు. ధరల పెరుగుదలతో కార్పొరేట్ సంస్థలు వేలకోట్ల లాభాలను పోగేసుకున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టే దోపిడిని వ్యతిరేకించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ నకిరేకల్ పట్టణంలో 27వ తేదీన జరిగే బహిరంగ సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకటగౌడ్, వంటేపాక వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, నాయకులు వంటపాక కృష్ణ, సాకుంట్ల నరసింహ, ఆదిమల్ల సుధీర్, పుట్టముత్తి రాములు పాల్గొన్నారు.

## దేశప్రజల రక్షణ కోసమే జనచైతన్య యాత్రలు


దేవరకొండ

నవతెలంగాణ-దేవరకొండ

జన చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ(ఎం) కార్యాలయంలో జన చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా, కర్షక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నల్లగొండ జిల్లాలో జన చైతన్య యాత్ర పర్యటించనున్నట్లు తెలిపారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా చేసిందని తెలిపారు. కార్మికుల పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాసిందన్నారు. రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తూ పెట్టుబడిదారులకు లాభం చేసే విధంగా చట్టాలను మార్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నల్ల వెంకటయ్య, ఎండీ. రహీం, మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, నల్ల శ్రీను, ఎడ్ల కాశయ్య, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జనచైతన్య యాత్రలు ఈ దేశ ప్రజల రక్షణ కోసమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. శనివారం కనగల్లు మండల కేంద్రంలో జనచైతన్య యాత్ర గోడ పత్రికను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 27వ తేదీన నల్లగొండ పట్టణ కేంద్రంలోని భాస్కర్ టాకీస్ వద్ద ఉదయం 9 గంటలకు జన చైతన్య యాత్ర సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, నాయకులు పోతినేని సుదర్శన్, జూలకంటి రంగారెడ్డి, చెరుపల్లి సీతారాములు, నంద్యాల నరసింహారెడ్డి, మల్లు లక్ష్మి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ జన చైతన్య యాత్ర సభలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు కానుగు లింగస్వామి, ఎండీ. అక్రమ్, సుల్తానా , శివలీల తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ రూరల్


మిర్యాలగూడ

మిర్యాలగూడ : ఈనెల 26న మిర్యాలగూడలో జరిగే జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని హమాలి వర్కర్స్ అడ్డవద్ద కరపత్రాలు పంచి ప్రచారం చేశారు. అనంతరం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 26న సాయంత్రం నాలుగు గంటలకు మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద జన చైతన్య యాత్ర బహిరంగ సభ జరుగుతుందని, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ మేస్త్రీలు ఎల్లయ్య, సత్యం, కృష్ణ, హమాళిలు పాల్గొన్నారు.

## కోర్టు కేసుల్లో శిక్షల శాతం పెరిగేలా పని చేయాలి

- ఎస్పీ కే.అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ



కోర్టు కేసులలో శిక్షల శాతం పెరిగేలా పని చేయాలని ఎస్పీ కే.అపూర్వరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని మాట్లాడారు. కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందన్నారు. కేసుల్లో శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు, కోర్టులో పెండింగ్ కేసులపై, వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు. కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డీఎస్పీ రమేష్, సీఐ రాఘవులు, ఐటీ సెల్ సుదర్శన్‌చారి, జిల్లాలోని పోలీస్ స్టేషన్‌లు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## పెయింటింగ్ కార్మికుడికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రమాదవశాత్తు గాయపడిన పెయింటింగ్ కార్మికుడికి శనివారం ఆర్థిక సాయం అందజేశారు. పట్టణంలోని బంగారుగడ్డ చెందిన పెయింటింగ్ కార్మికుడు శేఖర్ పనికి వెళ్లి ప్రమాదవశాత్తు కిందపడి గాయాలపాయాలయ్యాడు. అతని కుటుంబానికి మిర్యాలగూడ బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వైద్య సేవల కోసం సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా నిత్యవసర వస్తువులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఆపదలో ఉంటే యూనియన్ ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, సీఐటీయూ నాయకులు గుణగంటి రాంచంద్రు, రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బీఎం నాయుడు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మంద రాజు, కోశాధికారి పాశం గోవర్ధన్‌రెడ్డి, సురేందర్ సోములు, మాతంగి శ్రవణ్, మంద సామెల్, ప్రసాద్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల చేయూతే విద్యార్థులకు భవిత



నవతెలంగాణ-పెద్దవూర

దాతల చేయూతే విద్యార్థులకు భవిత అని మండల స్థానిక ఎస్ఐ పరమేష అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు పుస్తకాలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. దాతలు ముందుకు వచ్చి 10వ వతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనివాస్, ఇన్‌చార్జి ప్రదానోపాధ్యాయులు శైలజ, ప్రజా నాట్యమండలి సెక్రటరీ పాండు రంగారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత ఫించన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ( టాప్రా) రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పింఛనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టాప్రా ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీనే పింఛన్లు చెల్లించాలని, వచ్చే జూలై నెలలో కొత్త వేతన సవరణ సంఘాన్ని నియమించాలని, తదితర సమస్యలను, డిమాండ్‌లను నేరవేర్చాలని డిమాండ్ చేశారు. టాప్రా జిల్లా అధ్యక్షులు నూకల జగదీశ్ చంద్ర అధ్యక్షత జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, కోశాధికారి అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు పాదూరి విద్యాసాగర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు యానాల కృష్ణారెడ్డి, పాదూరి రమణారెడ్డి, నాయకులు వల్లూరి బంగారయ్య, పులి కృష్ణమూర్తి, బండా రంగారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చిలుక సోమయ్య, సలీం. అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్‌కు ఏదైనా అయితే రాష్ట్రం అగ్నిగుండం'

నవతెలంగాణ-నకిరేకల్



డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రాణహాని ఉందని, వారికి ఏదైనా జరిగితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి ప్రియదర్శిని పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు సంఘీభావంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ అంశంపై ఎవరు మాట్లాడిన వారిని అనిచేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఆమరణ దీక్ష చేపడితే దాన్ని భగ్నం చేసి ఆయన్ను అరెస్టు చేయడాన్ని యావత్తు తెలంగాణ సమాజం చూసిందన్నారు. ప్రవీణ్ కుమార్ కు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సెక్యూరిటీ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కొవ్వూరి రంజిత్, నియోజకవర్గ ఇంచార్జి గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, కడారి మల్లేష్, వెంకటేష్,నరేష్ పాల్గొన్నారు.

## నేటి నుండి ఆసరా పింఛన్లు పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వం ప్రతినెలా అందించే వృద్దాప్య, వితంతు, గీత, చేనేత, ఒంటరి మహిళల పింఛన్లను నేటి నుండి ఈ నెల 31వ తేదీ వరకు సంబంధిత తపాలా కార్యాలయాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు డీఆర్డీఓ పీడీ కాళిందిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పింఛన్దారులు మొత్తం డబ్బులను తీసుకోవాలని, మధ్య దళారులను నమ్మవద్దని, పింఛన్ పొందుటకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

## డీటీడీఓ ద్వారా వేతనాలు చెల్లించాలి

- యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బీ.మధు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం, ఫుల్ టైం వర్కర్లకు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి డీటీడీఓ ద్వారానే నేరుగా వేతనాలు ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు డైలీ వేజ్ హాస్టల్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి బీ.మధు డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలల గిరిజన హాస్టల్ డైలీవేజ్ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డీటీడీఓ కార్యాలయం ముందు శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమంతా డీటీడీఓ ద్వారా వేతనాలు చెల్లిస్తుంటే నల్లగొండ జిల్లాలో మాత్రం వార్డెన్‌లు, స్కూల్ హెచ్‌ఎంల ద్వారా వేతనాలు ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. జిల్లాలో సుమారు 200 మంది డైలీ వర్కర్లు పనిచేస్తున్నారని, 14 గంటలు కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లాలో గత 8 నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వీరికి ఇచ్చే వేతనాలు తక్కువ అవి కూడా నెలల తరబడి ఇవ్వకుంటే కార్మికులు ఏం తిని బతకాలన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిర్లక్ష్యం వల్లనే 8 నెలలుగా కార్మికుల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.ఈ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు బీ.సంగ్య నాయక్, పీ.శేషు, శంకర్‌నాయక్, చీనా నాయక్, నరేష్, కమల తదితరులు పాల్గొన్నారు.

**డీటీడబ్ల్యూ సానుకూల స్పందన**

నిరసన అనంతరం యూనియన్ నాయకులు విషయాన్ని డీటీ డబ్ల్యూతో చర్చించగా ఏప్రిల్ మాసం నుండి నేరుగా కార్మికుల ఖాతాలలో వేతనాలు జమ చేస్తామని, కలెక్టర్ గెజిట్ ప్రకారం కొత్త వేతనాలు ఇస్తామని, సమస్యల పరిష్కారణకు చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

## విజయవంతంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభ

నవతెలంగాణ-మాడుగులపల్లి



మండలంలోని ఆగా మోత్కూర్ గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య అధ్యక్షతన జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మోషన్ అలీ ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు, ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎన్నో సంక్షేమ పథకాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్, బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆత్మీయ సమ్మేళనంలో ప్రజలను కోరారు. చిన్న సమీకరణను చేసిన సర్పంచులను, కార్యకర్తలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్ధార్థ, పీఏసీఎస్ చైర్మెన్ జేరిపోతుల రాములుగౌడ్, ఎంపీపీ ముఖ్య సలహాదారుడు పోకల శ్రీవిద్య రాజు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మిమ్మల నవీన్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బట్టు అర్జున్‌రెడ్డి, పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం ఎనిమిదేండ్లలో ఏ పథకానైనా ప్రవేశపెట్టిందా ?

- రాహుల్ సభ్యత్వం రద్దు ప్రజాస్వామ్య అపహాస్యం
- కార్యకర్తలే బీఆర్ఎస్ బలగం
- బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



కేంద్రంలోకి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ఎనిమిదేండ్ల పాలనలో మోడీ ప్రభుత్వం ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టిందా అని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి బీజేపీ శ్రేణులను ప్రశ్నించారు. శనివారం మండల పరిధిలోని జువ్విగూడెంలో 15 గ్రామ పంచాయతీ పరిధిలోని బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ అధికారంలోనికి వచ్చిన ఎనిమిదేళ్లలో పేదల అభివృద్ధిని మరిచి సంపనుల అభివృద్ధికి పాటుపడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో బండి సంజయ్, బీజేపీ నాయకులు విమర్శలు తీవ్రంగా ఉన్నాయని, రాహుల్ గాంధీ మోడీపై చేసిన విమర్శలను తీవ్రంగా పరిగణిస్తూ పార్లమెంట్‌లో ఆయన సభ్యత్వాన్ని రద్దుతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలే బీఆర్ఎస్ బలగమన్నారు. జడ్పీచైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఏ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ దేశానికే ఆదర్శంగా నిలిస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నియోజవర్గంతో పాటు రాష్ట్రంలో పేదలకు విద్య, వైద్యం, చేరువ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఆ పార్టీ మండల అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకర్ గౌడ్, సర్పంచులు ప్రేమలత, వరలక్ష్మి, ఉపేందర్, మాధవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రయివేట్ ఉద్యోగుల సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ ప్రయివేటు ఉద్యోగుల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, హనుమంతు వెంకటేష్‌గౌడ్, వేముల రాజు, ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జాఫర్, ఎర్ర విజయ్, జీ. రాజారావు, బొడ్డుపల్లి కృష్ణ, జే .వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రో డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అగ్రో డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ఆగ్రో డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వింజం రాజేందర్ హామీనిచ్చారు. శనివారం స్థానిక వెంకటరమణ ఏజెన్సీలో మిర్యాలగూడ పట్టణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్ అండ్ సీడ్స్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రో డీలర్లు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. హెూల్సేల్, రిటైల్, మార్కెటింగ్ ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తనకు వచ్చిన రాష్ట్ర కార్యదర్శి పదవిని అలంకరణగా కాకుండా బాధ్యతగా పనిచేస్తానని చెప్పారు. అందరికి అందుబాటులో ఉండి డీలర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారన్నారు. తన నియమాకానికి కృషి చేసిన డీలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ముక్కా రామ్మూర్తి, ఫర్టిలైజర్ పెస్టిసైడ్ అండ్ సీడ్స్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు తెడ్ల జవహర్‌బాబు, డీలర్లు ముక్కా శ్రీనివాస్, అల్లంపల్లి శ్రీనివాస్, గంగవరపు హరిబాబు, అశోకొరెడ్డి, పీ.వాసు, ఏచూరి శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, బ్రహ్మ నందం, ఆర్.రమేష్, నరసింహారావు రావులపల్లి రాములు, సీహెచ్. శ్రీను, బసవయ్య, సాగర్, సైదారావు, పవన్, రియాజ్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.




## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా శిశు సంక్షేమ అధికారి సుభద్ర, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవి అన్నారు. ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ సత్యసాయి మందిరంలో శనివారం "పోషన్ పక్వాడా" కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గర్భిణులు,బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మమత, సూపర్వైజర్లు రేవతి, పద్మ రాధిక, లీలాకుమారి, మాధవి, నజీమా బేగం, జ్యోతి, సుశీల, ప్రకాశ్ నగర్ పిహెచ్సి డాక్టర్ లక్ష్మి ప్రసన్న, షీ టీమ్ ఏఎస్ఐ రమణరెడ్డి, పోషన్ అభియాన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ ఎన్.సతీష్, డీపీఏ సైదమ్మ, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, టీచర్లు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం 26 మార్చి 2023

## నూతన కలెక్టర్ నిర్మాణపనులు త్వరగా పూర్తి చేయాలి

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను మే చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు.సూర్యాపేటలోని కుడకుడలో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని కలెక్టర్ సందర్శించారు.అంతస్తుల వారీగా జరుగుతున్న పనులను పరిశీలించి పనులను వేగవంతం చేయాలన్నారు.నిర్మితమవుతున్న అన్ని గదులను నిశితంగా పరిశీలించారు.పనులు వేగవంతంగా చేసే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రోడ్ల భవనాల శాఖ డీఈ మహిపాల్‌రెడ్డి, జేఈ యు గంధర్, కాంట్రాక్టర్, సైట్ ఇంజనీర్ కిషోర్,సిబ్బంది పాల్గొన్నారు.



## సరైన పోషణతోనే ఆరోగ్యం

**నవతెలంగాణ-నూతనకల్**

సరైన పోషకాలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారానేఆరోగ్యంగా ఉండొచ్చని సర్పంచ్ కొంపల్లి రాంరెడ్డి గర్భిణులకు,బాలింతలకు సూచించారు.శనివారం మండలపరిధిలోని చిల్పకుంట్లలో అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజులత అంగన్వాడీ కార్య కర్తలు బత్తుల రేణుక, బండపల్లి అన్నపూర్ణ, ఆయాలు సోమలక్ష్మీ వెంకట మల్లమ్మ పాల్గొన్నారు.





## సూర్యాపేట జిల్లాకు వరించని..
# కేంద్రీయ,జవహర్ నవోదయ విద్యాలయాలు

- జిల్లా ప్రజాప్రతినిధులు పలుమార్లు కేంద్రానికి విన్నవించినా స్పందించని వైనం
- నష్టపోతున్న విద్యార్థులు

**నవతెలంగాణ-సూర్యాపేట**

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సూర్యాపేట జిల్లా కు కేంద్రీయ,జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు పై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. జిల్లాకే సంబంధించిన ఎంపీలు పలు మార్లు పార్లమెంట్, రాజ్యసభ సమావేశాల్లో ప్రస్తావించినా కేంద్రంలో చలనం లేదు. చిన్నతనం నుంచే పిల్లల్లో సృజనాత్మకత, సహజ ఆసక్తులను గుర్తించే విధంగా.... యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్‌కు ప్రాధాన్యం ఇస్తూ కేంద్రీయ విద్యాలయాలు పనిచేస్తాయి. అదేవిధంగా ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియెట్ స్థాయి వరకు ఇదే తరహా బోధనతో.. విద్యార్థుల్లో బహుముఖ నైపుణ్యాలకు దోహదం చేస్తున్న కేంద్రీయ విద్యాలయాల్లో తమ పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు చేర్పిస్తారు. ఇందులో ఒకటో తరగతి నుంచి సృజనాత్మకతకు పెద్దపీట వేస్తారు. భవిష్యత్తుకు పునాదిగా భావించే పాఠశాల విద్యలో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలలో తమ పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు ఉత్సాహం చూపిస్తారు. చదివిన చదువు వారికి పది కాలాల పాటు గుర్తుండేలా కేంద్రీయ విద్యాలయాలలో పునాదులు వేస్తున్నాయి.

సెంట్రల్ స్కూల్ అని పిలువబడే కేంద్రీయ విద్యాలయం భారత కేంద్ర ప్రభుత్వపు మానవ వనరుల అభివృద్ధి శాఖ ద్వారా స్వయం ప్రాతిపదికన నడుపబడే విద్యాలయం. కేంద్రీయ విద్యాలయాలను తొలుత దేశంలోని వివిధ ప్రాంతాల్లో దేశ భద్రత(రక్షణ శాఖ) విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పిల్లల చదువుల కోసం ఏర్పాటు చేశారు. మొదట సెంట్రల్ స్కూల్స్ పిలిచేవారు. తర్వాత వీటినే కేంద్రీయ విద్యాలయాలుగా మార్చారు. దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉన్న వీటిని పర్యవేక్షించేందుకు కేంద్రీకృత విధానాన్ని అమలు చేస్తున్నారు. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అనే పేరుతో ప్రత్యేక పర్యవేక్షణ సంస్థను సైతం నెలకొల్పారు.ప్రాథమికంగా ఈ విద్యాలయాలను భారత రక్షణా వ్యవస్థ, భారత ఆర్మీలో పనిచేసే సైనికుల పిల్లల కోసం నిర్మించారు. ఆర్మీ వారు సొంత విద్యాలయాలు నెలకొల్పాక కేంద్రీయ విద్యాలయాలను అన్ని కేంద్ర సంస్థలకు అందుబాటులో తెచ్చారు.

అదేవిధంగా జవహర్ నవోదయ విద్యాలయాలు గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం కేంద్రప్రభుత్వం నడుపుతున్న పాఠశాలల వ్యవస్థ. ఈ పాఠశాలలను భారత ప్రభుత్వానికి చెందిన పాఠశాల విద్య అక్షరాస్యత శాఖ, విద్యామంత్రిత్వ శాఖ పరిధిలోకి వచ్చే నవోదయ విద్యాలయ సమితి అనే స్వతంత్ర సంస్థ నిర్వహిస్తుంది. జెఎన్వీలు గురుకుల పాఠశాల పద్ధతిలో, బాల బాలికలకు విద్యనందిస్తాయి. ఇక్కడ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అనుసంధానంతో, ఆరో తరగతి నుండి 12వ తరగతి (ఇంటర్మీడియట్ ఆఖరి సంవత్సరం) వరకు చదువు చెప్తారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పిల్లలను కనుగొనడం, వారి కుటుంబాల సామాజిక-ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా, ఉత్తమ రెసిడెన్షియల్ పాఠశాల వ్యవస్థతో సమానమైన విద్యను అందించడం జేఎన్వీలకు ప్రత్యేకంగా అప్పగించబడింది. కానీ ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో పరిశీలిస్తే....కేవలం నల్గొండ జిల్లాలోని నల్గొండ, మిర్యాలగూడ, యాదాద్రి జిల్లాలో భువనగిరి లో మాత్రమే కేంద్రీయ విద్యాలయాలు ఉన్నాయి. ఇవి కూడా ఆనాడు ఉన్న ఎంపీలు గుత్తా సుఖేందర్ రెడ్డి, బూర నర్సయ్య లు కేంద్ర ప్రభుత్వం తో కొట్లాడి వీటిని సాధించారు. ఇదిగాక నల్గొండ జిల్లాలోని హాలియా మండలంలోని చలకుర్తి లో మాత్రమే ఒక్క జవహర్ నవోదయ విద్యాలయ సంస్థ ఉన్నది.

ఇకపోతే సూర్యాపేట జిల్లాలో మాత్రం నేటికి కూడా కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటుకు నోచుకోలేదు .స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, ప్రయివేటు ఉద్యోగాల్లో ఉన్న వ్యక్తులు,దిగువ మధ్యతరగతి కల వారు తమ పిల్లల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవడానికి దూర ప్రాంతాలో గల నల్గొండ,యాదాద్రి జిల్లాలో గల కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలలో చేర్పించాల్సిన పరిస్థితి నెలకొంది. సూర్యాపేట జిల్లాలో ఈ విద్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు వీటి సంఖ్యను ఉమ్మడి నల్గొండ జిల్లాలో మరింత పెంచాలని ప్రజలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

**కేంద్రీయ విద్యాలయాల సంఖ్యను పెంచాలి**
**సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



సూర్యాపేట జిల్లాలో కేంద్రీయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. అదేవిధంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాల సంఖ్యను మరింతగా పెంచాలి. కేంద్ర ప్రభుత్వం జిల్లా పై కనికరించక పోవడంతో సూర్యాపేట పేరుకే జిల్లా గా ఉంది.చెప్పుకో తగ్గ కేంద్ర విద్యా సంస్థలకు జిల్లా నోచుకోలేదు. ఇప్పటికైనా కేంద్రం స్పందించాలి.లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతాం.

**కేంద్ర ప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞప్తి చేశాం....రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్.**



సూర్యాపేట జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు కోసం పార్లమెంట్, రాజ్యసభ సమావేశాల్లో ప్రస్తావించిన కేంద్రంలో స్పందన కరువైంది. ఇది గాక ఉమ్మడి జిల్లాలోని మరికొన్ని నియోజకవర్గాల్లో కూడా వీటిని ఏర్పాటు చేయడంతో పాటు సంఖ్యను మరింత గా పెంచాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం.



## వేసవిలో నర్సరీలోని మొక్కలను కాపాడాలి
## డీపీఓ యాదయ్య

**నవతెలంగాణ-చివ్వెంల**

వేసవిలో నర్సరీలలోని మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని డీపీఓ యాదయ్య సూచించారు.శనివారం చివ్వెంల, లక్ష్మీనాయక్‌తండా, వట్టిఖమ్మంపహాడ్ గ్రామాలలోని నర్సరీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు.వేసవిలో ఎండలు ముదురుతున్నందున చిన్న మొలకలు ఎండిపోకుండా షేడ్నెట్ (గ్రీన్‌నెట్) అమర్చి సక్రమంగా నీరు పెట్టాలన్నారు.గ్రామస్తులకు అవసరమగు మొక్కల విత్తనాలు పెట్టారా? ప్రైమరీ బెడ్ ఉందా? తదితర వివరాలు పరిశీలించి తగు సూచనలు చేశారు.ఆయన వెంట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జూలకంటి సుధాకర్‌రెడ్డి, ఎంపీవో గోపి, కార్యదర్శులు రజిని, అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోదాడకు తరలివెళ్లిన సీపీఐ(ఎం) శ్రేణులు

**నవతెలంగాణ-తిరుమలగిరి**

కోదాడ నియోజకవర్గం నుండి సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన జన చైతన్య యాత్రలో మండలం నుండి శనివారం ఆ పార్టీ నాయకులు కడెం లింగయ్య, రాయలరాజ్‌కుమార్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు.తిరుమలగిరి మండలకేంద్రం నుండి సూర్యాపేట, కోదాడ, శాంతినగర్‌తో పాటు వివిధ గ్రామాలలో జరిగిన జన చైతన్యయాత్రలో పాల్గొన్నామని తెలిపారు.



## జన చైతన్యయాత్రకు ముస్తాబైన నేరేడుచర్ల

**నవతెలంగాణ-నేరేడుచర్ల**

నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర విజయవంతం చేయడానికి నేరేడుచర్ల పట్టణ కేంద్రం ఎర్రతోరణాలతో, ఎర్రజెండాలతో ఎరుపుమయంగా ముస్తాబైంది.ఆదివారం జరిగే జన చైతన్య యాత్ర బృందానికి స్వాగతం పలుకుతూ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని మోడీ అమిత్షాల కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం మతసామరస్యం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) అఖిలభారత కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 17 నుండి 29 వరకు జరుగుతున్న జన చైతన్యయాత్రను జయప్రదం చేయాలని కోరారు.కార్మిక,కర్షక, రైతులు, నిరుద్యోగులు, మేధావులు, లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.నిత్యావసరాలు ధరలు ఆకాశాన్ని అంటుతున్న, వంటనూనెలు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు రెండు మూడు రెట్లు పెంచుకుంటూ పోతూ పేదవాడి నడ్డి విరుస్తూ కేంద్ర ప్రభుత్వం తన విధానాలను కార్మిక కర్షక లోకంపై రుద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్, మండలకార్యదర్శి సిరికొండ శ్రీను, సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, అనెగంటి మీనయ్యనీలా రామ్మూర్తి, పాతూరి శ్రీనివాసరావు, ఎడ్ల సైదులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్‌గా దొంతగాని లక్ష్మమ్మ ప్రమాణస్వీకారం



**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా దొంతగాని లక్ష్మమ్మ,వైస్‌చైర్మెన్‌గా ముడెం రామలింగారెడ్డి, పాలకవర్గం శనివారం ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడారు.హుజూర్‌నగర్ నియోజకవర్గం రూపురేఖలను పూర్తిగా మార్చాలని ఇప్పటికే3500 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. పట్టణంతో పాటు నియోజకవర్గపరిధిలోని అన్ని గ్రామాలలో సీసీరోడ్లు,డ్రయినేజీ, మంచినీటిసమస్య, విద్యుత్ తదితర సమస్యలను పరిష్కరించామన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తు న్నారన్నారు. రైతులకు కావాల్సిన నీటిసదుపాయం, రైతుబంధు, ఉచితవిద్యుత్ సమస్యలను పరిష్కరిస్తూ రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్నారన్నారు.గతంలో ఈ నియోజకవర్గంలో పనిచేసిన ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్ రెడ్డికి నియోజకవర్గంపై నిజంగా ప్రేమ లేదన్నారు. కేవలం మొత్తం దంపతులకు పదవులు మాత్రమే కావాలని ప్రజల సమస్యలు అవసరం లేదన్నారు.తాను చేస్తున్న అభివృద్ధి పనులపై కాంగ్రెస్ కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకుం టుందన్నారు.ఏది ఏమైనా తాను జైలుకైనా వెళ్లి హుజూర్‌నగర్ పట్టణ కేంద్రంలో మిగిలి ఉన్న మెయిన్‌రోడ్డును త్వరలో వేయిస్తానన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అన్ని గ్రామాలలోని బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకు వచ్చారన్నారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దొంతగాని లక్ష్మమ్మ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పరిధిలో రైతుల సమస్యలను తన శక్తి మేరకు పరిష్కరిస్తానన్నారు.మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.కార్యక్రమానికి జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అధ్యక్షత వహించగా మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి,మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్, వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మొదంగోపిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కడియం వెంకట్‌రెడ్డి,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా మహోత్సవం

**నవతెలంగాణ-మేళ్లచెర్వు**

హార్ట్‌ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ శ్రీ రామచంద్ర మిషన్, కేంద్ర సాంస్కృతి శాఖ సౌజన్యంతో యోగా మహోత్సవం నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని శ్రీ లేడీస్‌క్లబ్ ప్రెసిడెంట్ ఎన్.అనురాధ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ మహోత్సవ కార్యక్రమం మూడు రోజులు నిర్వహిస్తారని తెలిపారు.నేడు మారుతున్న జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగా, ధ్యానం అలవాటు చేసుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన,ప్రశాంతవంతమైన జీవితాన్ని పొందుతారన్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర మిషన యోగా ట్రైనర్ ఆసనాలు ప్రాణాయామం, ముద్రలు, ధ్యానం, ప్రాక్టీస్ చేయించారు.ఈ కార్యక్రమాన్ని కాలనీ మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర మిషన్ యోగ ట్రైనర్ వరలక్ష్మీ, జోనల్ హెడ్ రాధాకృష్ణ, వరప్రసాద్, క్లబ్ సెక్రెటరీ మౌనిక క్లబ్ సభ్యులు, లక్ష్మీ ప్రసన్న, శాంతి, సాజిదా, కాలనీ మహిళలు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనలు పెంపొందించడం అభినందనీయం

**నవతెలంగాణ-సూర్యాపేట**

విద్యార్థుల్లో ఆధ్యాత్మిక భావనలు పెంపొందించేందుకు శ్రీ వేదాంత భజన మందిరం ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉప్పల లలిత ఆనంద్, కౌన్సిలర్ మోరిశెట్టి సుధారాణి శ్రీనివాస్ అన్నారు.శనివారం స్థానిక శ్రీ వేదాంత భజన మందిరంలో శ్రీ సీతారామచంద్ర స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహించిన ఆధ్యాత్మిక క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వారు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. ప్రపంచంలోనే ఉన్నతమైన మన భారతీయ సంస్కృతిసంప్రదాయాలు మన ప్రాచీన ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని విద్యార్థులకు అందించి వారిలో నైతిక మానవతా విలువలను నిర్మాణం చేయాలన్నారు.సత్సంకల్పంతో 15ఏండ్లుగా మందిర ప్రాంగణంలో ఆధ్యాత్మిక క్విజ్‌పోటీలు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో ఆధ్యాత్మికతను పెంపొందించడం అభినందనీయమన్నారు.ప్రస్తుతం విద్యా రంగంలో విద్యా ప్రమాణాలు పెరుగుతున్నప్పటికీ సమాజంలో ప్రతిరోజూ అనేక అకృత్యాలు జరుగుతున్నాయని, దీనికి కారణం బాల్య దశలో విద్యార్థులకు ఆధ్యాత్మిక మానవతా విలువలు బోధించకపోవడమే కారణమన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించాల్సిన బాధ్యత ముఖ్యంగా తల్లిదండ్రులపై ఎక్కువగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక క్విజ్‌పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బెలిదె శ్రీనివాస్ సహకారంతో నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేశారు.ఈ పోటీల్లో సుమారు 15 పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీల్లో నవోదయ, మారుతి, త్రివేణి పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటిసురేష్,మందిర అధ్యక్షకార్యదర్శులు రాచర్లవెంకటేశ్వరరావు,నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమఅశోక్, మందిర ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు, ధరూరి రాఘవాచార్యులు, శ్రీ రామకృష్ణ విద్యా మందిర్ నిర్వాహకులు నాగవెల్లి ప్రభాకర్,కమిటీ సభ్యులు వీరవెల్లి రామమూర్తి, వాడకట్టు ఆంజనేయులు, సోమ ధనుంజయ్, సోమ సుమన్, కక్కిరేణి విజయ్ కుమార్, షీలా శంకర్, ఓరుగంటి చంద్రశేఖర్, బచ్చుపురుషోత్తం భానుపురి శ్రీనివాస భజన మండలి అధ్యక్షులు నాగవెల్లి దశరథ, పలు పాఠశాలల నిర్వాహకులు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దహనం

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

కాంగ్రెస్ పార్టీ నేత పార్లమెంట్ సభ్యుడు రాహుల్‌గాంధీకి రెండేండ్ల జైలు శిక్ష,అతని పార్లమెంటు సభ్యత్వం రద్దు పై పట్టణంలోని కాంగ్రెస్ నేతలు భగ్గుమన్నారు.ఎంపీ ఉత్తంకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఇందిరా సెంటర్లో కేంద్ర ప్రభుత్వానికి ప్రధానమంత్రి మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకులు బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ పిసిసి అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముఖ్ మున్సిపల్ కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ కష్టాల శ్రావణ్‌కుమార్, నాయకులు బాచిమంచి గిరిబాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ సత్యనారాయణ కోతి సంపత్ రెడ్డిజుట్టుకొండ సత్యనారాయణ బెల్లంకొండ గురువయ్య చింతకాయల రాము వెలిదండ వీరారెడ్డి లచ్చిమల్ల నాగేశ్వరరావు దొంతగాని జగన్ సుబ్బరాజు అజిమతుల్లా తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...



కోదాడలో..

**ప్రజాస్వామ్యానికి చీకటి రోజు**

**కోదాడరూరల్ :** రాహుల్‌గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావులు పేర్కొన్నారు.పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు రాహుల్ గాంధీకి శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం పట్ల వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫ్లెక్సీని దహనం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, అవుదొడ్డి ధనమూర్తి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయణ, కందుల కోటేశ్వరరావు,నిరంజన్ రెడ్డి,డేగ శ్రీధర్,కాంపటి శ్రీను,బాగ్దద్, బజన్,రజనీకాంత్,మాతంగి బసవయ్య, గులాం యస్ దాని,ఖాజా గౌడ్,దాదవాలి, బాబా,దావల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారానికి ఫొటోగ్రాఫర్ బ్రహ్మచారి ఎంపిక

**నవతెలంగాణ-సూర్యాపేట**

జిల్లా కేంద్రంలో 22 ఏండ్లుగా ప్రెస్ ఫొటో గ్రాఫర్‌గా పని చేస్తున్న మదూరి బ్రహ్మచారి ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు.ఉగాది పండుగను పురస్కరించుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో వందల సంఖ్యలో ఎంట్రీలు రాగా 23 మంది ఉత్తమ జర్నలిస్టులను గుర్తించి ఉగాది పురస్కారానికి ఎంపిక చేశారు.2001లో ఫొటో జర్నలిస్టుగా రంగ ప్రవేశం చేసి విశాలాంధ్రలో రెండేండ్లు,ఆంధ్ర భూమిలో రెండేండ్లు,ఆంధ్రజ్యోతిలో 9 ఏండ్లు పని చేసి ప్రస్తుతం ఆంధ్రప్రభలో 8 ఏండ్లుగా పని చేస్తున్నారు.అనేక ఉత్తమ ఫొటోలను పాఠకులకు అందిస్తున్నారు.ఎండా, వానా, కొండా, కోనా, వరదా బురదా, నేరాలు, ఘోరాలు, వింతలు, విశేషాలు అన్ని కూడా ఆయన కెమెరా కంటిలో బంధీలే.లక్ష్యసాధన గురి తప్పకుండా,కార్యదక్షుడిగా అలుపెరుగని జీవనపోరాటం అవిశ్రాంతంగా, అంకిత భావంతో పని చేస్తూ వృత్తిగా కాకుండా సామాజిక బాధ్యతగా పని చేస్తున్నందుకు సమాజ మార్పు కోసం పడుతున్న తపనను పరిగణలోకి తీసుకొని తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు వెల్లడించారని తెలిపారు. రెండు రాష్ట్రాల్లో ఇంకా 22 మందికి కూడా ఉగాది పురస్కారాలను త్వరలో జరిగే కార్యక్రమంలో అందజేస్తారని ఆయన పేర్కొన్నారు. అవార్డులు బాధ్యతను మరింతగా పెంచుతాయని, తనను ఎంపిక చేసిన తెలుగు జర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షులకు, సభ్యులకు బ్రహ్మచారి కృతజ్ఞతలు తెలిపారు.



## జనచైతన్యయాత్రకు బయల్దేరిన సీపీఐ(ఎం)

**నవతెలంగాణ-నూతనకల్**

దేశంలో బీజేపీ ప్రభుత్వ మతోన్మాద చర్యలను, కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలని కోరుతూ నిర్వహిస్తున్న జన చైతన్య యాత్రకు సీపీఐ(ఎం) మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రం నుండి భారీ సంఖ్యలో తరలివెళ్లారు.తరలిన వారిలో మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, గజ్జల శ్రీనివాస్,బాణాల విజయరెడ్డి, సాంబ, శ్యాంసుందర్‌రెడ్డి, బాణాల శివారెడ్డి, ఉప్పుల రమేశ్, రాంరెడ్డి,అనుపురం అనిల్‌రెడ్డి, పులుసు దేశపుత్రుడు ఇతరులు పాల్గొన్నారు.



## సీపీఐ(ఎం),సీపీఐ ఆధ్వర్యంలో స్వాగతం

**నవతెలంగాణ-చిలుకూరు**

జన చైతన్యయాత్రలో భాగంగా శనివారం చిలుకూరుకు వచ్చిన సందర్భంగా సీపీఐ(ఎం),సీపీఐ ఆధ్వర్యంలో భారీ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడారు.రానున్న పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.మతతత్వ బీజేపీని వీలైనంత త్వరగా ఇంటికి పంపించాలన్నారు. కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొస్తే సామాన్యప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో దొడ్డ నారాయణరావు, వేనేపల్లి వెంకటేశ్వరరావు, మండవవెంకటేశ్వర్లు,నాగాటి రాములు, బత్తిని వెంకటయ్య, దొడ్డ వెంకటయ్య,300 మంది సీపీఐ(ఎం),సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదప్రజలకు చేయూత

నవతెలంగాణ- ఆలేరుటౌన్

సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేద ప్రజలకి చేత ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అర్జీలను సంబంధిత అధికారులకు పంపుతూ, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం , పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్, వస్పరి రవి, చిమి శివమాలు, జూకంటి ఉప్పలయ్య, పాల్గొన్నారు.

## కేంద్రంలో అరాచక పాలనకు పరాకాష్ట

నవతెలంగాణ -రామన్నపేట

కేంద్రంలోని మోడీ ప్రభుత్వ అరాచక పాలన పరాకాష్టకు చేరిందని మాజీ ఎంపిటిసి సాల్వేర్ అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ విమర్శించారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను శనివారం స్థానిక సుభాష్ సెంటర్ లో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యతంపై అ నర్హత వేటు వేయడం నరేందర్ మోడీ దురాహంకారానికి, నియంతృత్వానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలోమండల కిసాన్ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఇజాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ, మండలపద్మశాలి ఉపాధ్యక్షులు సంగిశెట్టి బాబు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఇంతియాజ్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేడి శంకరయ్య, మండల కాంగ్రెస్ నాయకులు గురజాల అంజిరెడ్డి, నోముల లింగస్వామి, బోయపల్లి మల్లేష్, మొహమ్మద్ మొహమ్మద్ సలీం, ఫకీర్ మహమ్మద్, ఐలాపురం సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో వాగ్వివాదం

- మాట్లాడడం నా హక్కు జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ నగేష్
- నేను అవకాశం ఇస్తేనే మాట్లాడాలి చైర్మెన్
- జెడ్పీచైర్మెన్ సందీప్‌రెడ్డి, నగేశ్ మధ్య వాగ్వివాదం
- సమావేశం నుంచి నగేష్ వాకౌట్




నవతెలంగాణ -భువనగిరిరూరల్

స్థానిక జెడ్పీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జెడ్పీచైర్మెన్; కాంగ్రెస్ జెడ్పీ ఫ్లోర్‌లీడర్ వద్ద తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రాజెక్టు 16 కాలువ భువనగిరి మండలం వీరవెల్లి గ్రామ పరిసర ప్రాంతంలో రెండు ఒకే వద్ద పక్క పక్కనే ఉండటంతో, రెండు కాలువలు ఎందుకు ఒకే కాల్వలో కలపడం ల్ల భూసేకరణ ఖర్చు తగ్గుతుందని అధికారులు రిపోర్ట్ ఇచ్చారని , అధికారిక రిపోర్టు ఇవ్వాలని అడిగారు. ఈ విషయంలో చైర్మెన్ సందీప్‌రెడ్డి కలగజేసుకుంటూ తానే సమాధానం చెప్తా అంటూ అడ్డు తగిలాడు. అధికారులు చెప్పాల్సిన సమాధానం చైర్మెన్ ఎలా చెప్తారని ప్రశ్నించారు. సభను కోఆర్డినేషన్ చేయాలే తప్ప అధికారులు సపోర్ట్ చేస్తూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. సభా సాంప్రదాయం ప్రకారం ప్రజలకు మేలు జరిగే విషయం సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. లప్ప నాయక్ తండ గ్రామ ప్రజలకు ప్యాకేజీని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ డబ్బులు ఇచ్చి సర్వం కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ సమయంలో కూడా చైర్మెన్, జెడ్పీటీసీ నగేష్‌కు తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా మొదటగా నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం నగేశ్ వాకౌట్‌చేసి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి , మంత్రి దృష్టికి తీసుకుపోయి వారికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని చైర్మెన్ హామీ ఇవ్వడంతో మళ్లీ సభను ప్రారంభించారు. ఈ సమావేశంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ భువనగిరి మండలం నమాత్‌పల్లి, బస్వాపురం, అనాజిపురం గ్రామాలలో సీసీ రోడ్లు నాణ్యతగా వేయలేదన్నారు. గ్రామాలలో మూలమలుపు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని, తుక్కాపురం టూ గౌస్ నగర్ రోడ్డు, బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం గ్రామాలలో ప్రమాదాలు జరిగినట్లు కనీసం సూచిక బోర్డులయినా ఏర్పాటు చేయాలని కోరారు. వలిగొండ ఎంపీపీ నూతి రమేష్ రాజు మాట్లాడుతూ బునాది గాని కాలువ ద్వారా వచ్చే ఫీడర్ కాలువలలో గుర్రపు డెక్క ఆకు పెరిగిపోయిందని ఈ విషయాన్ని ఎవరికీ ఫిర్యాదు చేయాలో అర్థం కావడం లేదన్నారు. సంస్థన్ నారాయణపురంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తిచేయాలని ఎంపీపీ, జెడ్పీటీసీ కోరారు. చౌటుప్పల్ మండలకి కేంద్ర పరిధిలో ట్రామ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తే అది అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. గుండాల ఎంపీపీ మాట్లాడుతూ గుండాల మండల కేంద్రానికి సరైన రోడ్డు సౌకర్యం లేదని వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బి ఈఈని కోరారు కోరారు. అనంతరం నాలుగు రోజుల్లో ఎమ్మెల్సీ పదవీ కాలాన్ని పూర్తి చేసుకోబోతున్న ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డిని సన్మానించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, జెడ్పీడిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు, జెడ్పీటీసీలు సుబ్బురు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ, గోలి ప్రణీత పింగల్ రెడ్డి, జిల్లా అధికారులు సునంద, కృష్ణ, అన్నపూర్ణ, లక్ష్మణ్, యాదయ్య, ఉపేందర్ రెడ్డి, సాహితి, అనురాధ, డాక్టర్ మల్లికార్జున రావు, శంకరయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి'

నవతెలంగాణ - భువనగిరి

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హాత్సే హాత్ జోడో యాత్ర లో భాగంగా పట్టణంలోని 5,6 వార్డుల్లో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు బిసుకుంట్ల సత్యనారాయణ, నాయకులు అంగడి నాగరాజు,పొకల యాదగిరి,మహంకాళి సురేష్,గౌలికార్ నర్సింగ్, గట్కారి శ్రీకాంత్, తోర్రి సురేష్, తాంద్ర కరుణాకర్, కుతాడి మధు, మిట్టపల్లి నరేందర్, శ్రీరాముల మహేశ్, మహ్మద్ కాజపాషా, మహ్మద్ అజ్జు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం కొనసాగింది. ఈ దీక్షకి ఉపసర్పంచ్ గంజిపాండు , సిసశ్రీపతి, శ్యామలభాస్కర్ ,కటకంశ్రీనివస్ బల్లనరహరి కలకుంట్లకొమురయ్య, గోళికిరణ్, బొమ్మనరేష్, కటకంనగేష్ ,కటకంగణేష్ , గొట్టిపాములశ్రీనివాస్, గుర్రంసిద్దిరాములు, కుందనపల్లిరాజు, బళ్లదేవదాసు, లెల్లెపటిపాపిరెడ్డి ,బండెలయదగిరి సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యకమంలో స్థానిక సర్పంచి శ్రవణ్, ఎంపిటిసి బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ ,మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి













నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈనెల 28న జరగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు అధ్యక్షతన మండల కమిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సంక్షేమం, మత సామరస్యం,లౌకిక ప్రజాస్వామ్య సామాజిక న్యాయం కోసం సీపీఐ(ఎం) పార్టీ చేపట్టిన జన చైతన్య యాత్ర ఈనెల 28న భువనగిరి పట్టణానికి వస్తున్నందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయం ప్రారంభం కానుందన్నారు. భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గుంటోజి శ్రీనివాస్ చారి,సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి,మండల కమిటీ సభ్యులు పిట్ట రాములు, చింతకాయల నరసింహ,జనిగల నరసింహ, ఉప్పలపెల్లి బాలక్రిష్ణ,కడ్తల బిక్షం,సుర్వి క్రిష్ణ, మల్లేష్,సుదర్శన్,చడా నర్సింహ,బద్దుల వెంకటేశం,కేసిరెడ్డి యాదిరెడ్డి,శిరగోని మరయ్య,బొడ్డుపల్లి లలయ్య,రాచకొండ క్రిష్ణ, యాదయ్య,ఈర్ల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి:** బీజేపీ మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 28న భువనగిరి జిల్లా కేంద్రానికి జనచైతన్య యాత్ర చేరుకుంటుందనివారన్నారు. దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నూతన భవనం ప్రారంభం, పార్టీ ఆఫీస్ ఆవరణలో బహిరంగ సభను ఉంటుందని అన్నారు. ఈ యాత్ర దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం ,మతసామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం అంశాలను దేశంలో ఖూనీ చేస్తూ మతోన్మాద విధానాలను అమలు చేస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతూ పాలనను కొనసాగిస్తుందని అన్నారు. భాష పేరుతో రాజకీయాలను చేస్తూ విద్య మొత్తం కాషాయీకరణ చేయాలని ఆలోచనకు పూనుకుంటుందన్నారు. ఈ యాత్రను ప్రజలు కార్మికులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, సబ్బండ వర్గాలు, అందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ కార్యదర్శుల సభ్యులు గంధ మల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, పట్టణ కమిటీ సభ్యులు కల్లూరి నాగమణి, వల్దాస్‌అంజయ్య, చింతల శివ, బ్రహ్మం, మాయ రాణి పాల్గొన్నారు.

**గుండాల** : ఈ నెల 28న భువనగిరిలో నిర్వహించే సీపీఐ (ఎం) జన చైతన్య యాత్ర బహిరంగ సభను జయప్రదంశ చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజుగౌడ్ కోరారు.శనివారం గుండాల బస్టాండ్ లో సీపీఐ (ఎం) జన చైతన్య యాత్ర పోస్టర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ, అమిత్షాల నేతృత్వంలో కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ దేశమంటే అంబానీ ఆదానిలా సొత్తుగా మార్చేశారన్నారు. లక్షల కోట్లు ఖర్చుపెట్టి బలోపేతం చేసిన ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు అమ్మేస్తున్నారు. భూములను మార్కెట్లను పరిశ్రమలను ఉపాధి కల్పించే రంగాలను పూర్తిగా కార్పొరేటీకరణ చేస్తున్నారు. ఫలితంగా ఒక శాతం ఉన్న బడా కార్పొరేట్ల వద్ద 40 శాతం సంపద పోగుబడిందని, శతకోటీశ్వరుల సంఖ్య 102 నుండి 106 కు చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మండల కార్యదర్శి మద్దెపురం రాజు మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,ఎండి ఖలీల్,మద్దెపురం శంకర్, సైదులు యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్టరూరల్ :** భువనగిరి లో ఈనెల 28న జరిగే సీపీఐ(ఎం) జన చైతన్య యాత్ర అమరజీవి ,దుంపల మల్లారెడ్డి స్మారక భవన ప్రారంభోత్సవం సందర్భంగా జరిగే బహిరంగ సభను ప్రజలు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు కోరారు. శనివారం, యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాటం నిర్వహించిన దుంపల మల్లారెడ్డి గారి స్మారకార్థం భవనంను నిర్మించినట్లు చెప్పారు జనచైతన్యయాత్రకు ఆలేరులో యాత్రకు స్వాగతం పలికి పలు మండలాల గుండా భువనగిరికి చేరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బాబ్బురి పోశెట్టి సర్పంచు భీమ గాని రాములు, శాఖ కార్యదర్శి కాలే స్వామి, జమ్ము వెంకటేష్, జోగు శ్రీనివాసు, గుర్రం కిష్టయ్య, మిరియాల సిద్దులు ,జంగిడి లక్ష్మీనరసమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరురూరల్ :** ఆలేరు మండలం గొలనుకొండ ,తూర్పు గూడెం, పటేల్ గూడ ,షారాజీపేట గ్రామాలలో ఈనెల 28న జరిగే జనచైతన్య యాత్ర , పార్టీ కార్యాలయ ప్రారంభం సందర్భంగా జరుగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు సంగిరాజు, పి క్క గణేష్ ,నల్ల మాస తులసయ, మాజీ మండల కమిటీ సభ్యులు మధ్యపోయిన ఉప్పలయ్య ,పార్టీ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్ ,బోడ హనుమంతు ,తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరిరూరల్ :** మండలంలోని బస్వా పురం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను శనివారం ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ, మండల కమిటీ సభ్యులు రాసాల వెంకటేశం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, గొర్ల మేకల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మద్దెపురం బాల నరసింహ ,చిక్కుల చంద్రమౌళి ,ఉడత వెంకటేష్ ,మచ్చ జహంగీర్ ఉడుత సత్యనారాయణ ,ఎంఏ రెహమాన్ పాల్గొన్నారు.

# మతం, కులం పేరుతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు

- దుంపల మల్లారెడ్డి స్మారక భవనం, సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం పనులు పరిశీలన
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీసభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ - భువనగిరి

దేశంలో మతోన్మాద భావాజాలాన్ని వ్యాపింపచేయాలననే కుట్ర చేస్తూ ప్రజల మధ్యన అనేక రకాల కులాల పేరుతో, మతాల పేరుతో వైశమ్యాలను రెచ్చగొడుతూ ఐక్యతను దెబ్బతీస్తుందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఈనెల 28న అమరజీవి దుంపల మల్లారెడ్డి స్మారక భవనం, సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కార్యాలయ పనులను పరిశీలించారు. స్థానిక నాయకత్వంతో ఏర్పాటు గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. ఈనెల 17న ప్రారంభమైన జనచైతన్య యాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ మోడి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూన్నామన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డివిరిచే నిర్ణయాలు చేసిందన్నారు. బీజేపీ విధానాలను వ్యతిరేకించిన రాహుల్ గాంధీ మీద అనర్హత వేటు వేయడం, ఈడీ దాడులు చేయించడం, రాష్ట్రాల హక్కులను హరించడం చేస్తున్నారన్నారు. ఇది బీజేపీ చీకటి రాజకీయమన్నారు. రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించే కుట్ర బీజేపీ చేస్తుందన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ ఈ నెల 23న ఆదిలాబాద్ లో ప్రారంభమైన జనచైతన్య యాత్ర 28న ఉదయం ఆలేరు మీదుగా భువనగిరి రైల్వే స్టేషన్ నుండి సీపీఐ(ఎం) కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి. మధ్యాహ్నం బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీసభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, నాయకులు వనం రాజు, వడ్డెబోయిన వెంకటేష్, చింతల శివ పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్న

# మోడీ నియంతృత్వ చర్యలను ఖండించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్

నవతెలంగాణ - భువనగిరి

దేశంలో రాజకీయ ప్రతిపక్షాలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను, తమకు వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తులను కేంద్ర బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకొని వేధిస్తున్నదని , ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్న మోడీ నియంతృత్వ చర్యలను ఖండించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ శనివారం పేర్కొన్నారు. పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీ పై సూరత్ కోర్టు రెండేళ్ల శిక్ష విధించిందన్నారు. ఈ తీర్పు అమలుపై నెల రోజుల్లో హైకోర్టుకు వెళ్లడానికి అవకాశం ఇచ్చినప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాలతో రాహుల్ గాంధీని పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడుగా ప్రకటిస్తూ, ఆ సీటు ఖాళీ అయినట్టు లోక్ సభ సచివాలయం ప్రకటించిందన్నారు. ఈ అప్రజాస్వామిక దుశ్చర్యను సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దేశంలో రాజకీయ ప్రతిపక్షాలను, ప్రతిపక్ష ప్రభుత్వాలను ,తమకు వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తులను కేంద్రంగా బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకొని వేధిస్తున్నదని పేర్కొన్నారు..రాజ్యాంగ వ్యవస్థలైన ఈడీ, సీబీఐలను తమ చేతుల్లోకి తీసుకొని దాడులు చేయిస్తూ, అక్రమ కేసులతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని తెలిపారు. బీజేపీలో చేరిన వారి కేసులకు క్లీన్ చీట్ ఇస్తూ లొంగనివారు అరెస్టులు చేయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నదన్నారు. దేశ సంపదను కొల్లగొడుతున్న ఆదానిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని పార్లమెంటును ప్రతిపక్షాలు నిలదీస్తుంటే దానిని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ దురహంకార వ్యవహారంలో భాగంగానే రాహుల్ గాంధీ పై నేరపూరిత పరువు నష్టం మార్గాన్ని ఎంచుకొని పార్లమెంట్ సభ్యత్వం తొలగించే దుశ్చర్యకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం పూనుకున్నదని విమర్శించారు. ఈ నిరంకుశ ఫాసిస్టు పాలన వల్ల దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు.బీజేపీ, ఆర్ఎస్ఎస్ అప్రజా స్వామిక చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని పిలుపునిచ్చారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో రసాభాస

- నిరసన తెలిపిన లబ్దిదారులు
- శాంతింపజేసిన పోలీసులు



నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శనివారం షాదీ ఖానా, వైఎస్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రసాభాసగా మారింది. తహసీల్దార్ రామకృష్ణ అధ్యక్షతన అఖిలపక్ష నాయకుల సమక్షంలో లబ్దిదారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన సమావేశం, ప్రారంభం కాగానే రసభసగా మారింది. కేవలం 40 నిమిషాలలో ముగిసింది. అధికార పార్టీ వారికే అధికారులు కొమ్ము కాస్తున్నారని లబ్దిదారుల ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 64 ఉన్నప్పటికీ, 500 పైచిలుకు దరఖాస్తులు రావడంతో రెవిన్యూ అధికారుల గత సమావేశాల వడబోతలో120 మిగిలాయి.గతంలో ప్రభుత్వం నుండి లబ్ది పొందిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వద్దని దరఖాస్తుదారులు నినాదాలు చేశారు. నిజమైన అర్హులనే గుర్తించాలని , అధికార పార్టీ వారు చెప్పిన వారికి కాకుండా తమకే ఇవ్వాలని పట్టుబట్టారు. కౌన్సిలర్ గుత్తా శమంత రెడ్డి నిజమైన లబ్దిదారులకు ఇండ్లు కేటాయించాలని కోరుతూ నిరసన తెలిపారు. ఎస్ఐ ఎండి ఇద్రీస్ అలీ ఆధ్వర్యంలో రాజపేట యాదగిరిగుట్ట ఎస్ఐ లతోపాటు 20 మంది మహిళ పోలీసులు సభ వద్ద కు వచ్చి గొడవ జరగకుండా శాంతింపజేశారు. తహసీల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ నిజమైన లబ్దిదారులని గుర్తించి లాటరీ పద్ధతి ద్వారా త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. 9 మంది కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు.ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్ లు బేతి రాములు, గుత్తా సమంతా రెడ్డి, కందుల శ్రీకాంత్ , ఏ ఆర్ ఐ సత్యనారాయణ రెడ్డి, వీఆర్ఏలు ఎండి ఆసిఫ్, ఎన్ కార్తీక్, అఖిలపక్ష కమిటీ నాయకులు ఎంఏ ఇక్బాల్, చెక్క వెంకటేశు, ఆడపు బాలస్వామి, దాసి సంతోష్ ,ఎండి సలీం, బడుగు జహంగీర్, తునికి దశరథ, బందెల సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

### కుట్రపూరితంగా

## రాహుల్ గాంధీపై అనర్హత వేటు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ పై బీజేపీ, నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా అనర్హత వేటువేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామిక దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో బీజేపీ ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చు పెడుతోందని,మైనార్టీ వర్గాలను తీవ్రఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు.భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోదీ దురంహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్ట గా కనిపిస్తుందన్నారు.రాహుల్ గాంధీనాయకత్వంలో దేశంలో మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని అన్నారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని తెలిపారు.





## కమ్యూనిటీ హాల్ భవనానికి శంకుస్థాపన

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవనానికి శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరే స్వరూప ఉపసర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఎంపీటీసీ అరుణ, మదర్ డెయిరీ డైరెక్టర్ కందాల అలివేల రంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరే రమేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ శంకుస్థాపన

నవతెలంగాణ -భువనగిరిరూరల్



భువనగిరి మండలం నమాత్‌పల్లి గ్రామ శ్రీ పూర్ణగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కాలక్షేప మండపం, ఆర్చ్ అభివృద్ధి పనులకు శాసనమండలి సభ్యుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి , ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జడ్పిటిసి సుబ్బురు బీరు మల్లయ్య తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్, చందుపట్ల వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య , ఫంక్షనల్ హల్ దాత అతికం శ్రీనివాస్ గౌడ్ , సర్పంచులు జక్క కవిత రాఘవేందర్ రెడ్డి, గాదే యశోద, కడమంచి ప్రభాకర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సామల వెంకటేష్, అంకర్ల మురళి, మండలఅధ్యక్ష, కార్యదర్శులు జనగాం పాండు పాల్గొన్నారు.

## ఆలయ పరిధిలో నిర్మాణాలకు గ్రామపంచాయతీ అనుమతి పొందాలి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఆలయ పరిధిలోని నిర్మాణాలకు గ్రామపంచాయతీ అనుమతి పొందాలని సమాత్‌పల్లి సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి ఎల్లంల వెంకటేష్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని నమాత్ పల్లి గ్రామంలో శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద కాలక్షేపమండపంకు శంకుస్థాపన చేస్తున్న స్థలం ప్రభుత్వ స్థలమని గ్రామపంచాయతీ కి సంబంధం లేకుండా ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 163 లో నిర్మాణాలు చేపట్టడానికి దేవాలయ కమిటీకి ఎలాంటి అధికారం లేదని పేర్కొన్నారు. స్వామివారి ఆలయం పూర్తిగా ప్రభుత్వ స్థలంలో ఉన్నందున అక్కడి పరిసరాలలో ఎలాంటి అభివృద్ధి జరిగినా గ్రామపంచాయతీ అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎలాంటి అనుమతులు లేకుండా కేవలం అధికార పార్టీ అనే భావనతో ఇష్టానుసారంగా పనులు చేయడం సరికాదని పేర్కొన్నారు..

## బీమా చెక్కు అందజేత

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

మండలంలోని చొల్లేరు గ్రామానికి చెందిన చిన్నం శ్రీరాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బీఆర్ఎస్ సభ్యత్వ బీమా చెక్కు రూ.2లక్షలు శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య, సర్పంచ్ తోటకూర బీరయ్య జెడ్పిటిసి తోటకూర అనురాధ ఎంపిటిసి అరుణ పాల్గొన్నారు.

## సేవాదళ్ పట్టణ అధ్యక్షులుగా డాకూరి ప్రకాష్

నవతెలంగాణ - భువనగిరి



ఈ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు గా డాకూరి ప్రకాష్ డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారం తో సేవ దళ్ అధ్యక్షులు నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమనియమా కానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నాక్ ప్రమోద్ కుమార్. పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవి కుమార్. బిస్కోంట్ల సత్యనారాయణ. సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజు. బర్రె జహంగీర్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం

నవతెలంగాణ -రాజాపేట

మండలంలోని రఘునాథపురం క్లస్టర్‌లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈనెల 28న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన విధి విధానాలు, జన సమీకరణ తదితర అంశాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ,మదర్ డైరీ డైరెక్టర్ అర్కాల గాలిరెడ్డి , జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సందిల భాస్కర్ గౌడ్ ,మండల పార్టీ యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, యువజన కోశాధికారి కటకం స్వామి , గాడి పెల్లి శ్రావణ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మోత్కూపల్లి ప్రవీణ్, గుర్రం నరసింహులు, రేగు సిద్ధులు , నవీన్, రామచంద్ర రెడ్డి,సర్పంచులు మధుసూదన్ రెడ్డి, , వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ -భువనగిరికోట

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నిరుద్యోగ యువత యువకులకు ప్రయివేటు రంగంలో ఈనెల 28వ తేదీన ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ తెలిపారు. సంగీత మొబైల్స్ ప్రయివేటు లిమిటెడ్, రత్నదీప్ సూపర్ మార్కెట్, నేషనల్ మార్ట్, శ్రీ సాయి రామ్ అసోసియేషన్ కంపెనీ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్, ఆపై తరగతి చదివిన వారికి వారి క్వాలిఫికేషన్ ఆధారంగా ఆయా కంపెనీలలో సుమారు 65 ఉద్యోగాలున్నట్టు తెలిపారు. ఉద్యోగాలకు ఎన్నికైన వారు హైదరాబాద్ బోడుప్పల్ బేగంపేటలో పనిచేయుటకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ -ఆలేరురూరల్



మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోండ్రాజు వెంకటేశ్వరరాజు ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు. అంతకు ముందు త్ పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి ,మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజేందర్ రెడ్డి, కంతి నాగరాజు ,మాటూరి కృష్ణమూర్తి ,బండి శ్రీనివాస్ ,బంద్రు జాంగిర్ ,టౌన్ అధ్యక్షురాలు పాము అనిత ,మండల మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ దీప, యువజన విభాగం మండల అధ్యక్షులు లోకేష్ ,ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు సుంకరి విక్రమ్ ,నాయకులు గాజుల దశరథ ,దూసరి మురళి ,చాడ రాజు ,ఇమ్రాన్ ఖాన్, శివశంకర్ ,అంజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ధర్నా

**భువనగిరిరూరల్:**పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టాప్రా ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్ కి తెలియజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టప్రా జిల్లా అధ్యక్షులు కడారు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు ,గౌరవ సలహాదారులు పోలీ శంకర్ రెడ్డి ,సహ అధ్యక్షులు కాచరాజు జయప్రకాష్ ,కోశాధికారి యామగాన్ని బుగ్గయ్య ,కార్యవర్గ సభ్యులు పి రాజయ్య, డి బాల నరసయ్య, హరినాథ్ ,సోమయ్య, బాల్రెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన బిక్షమయ్య గౌడ్



**రాజాపేట :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకిరెడ్డి బాలయ్య ఇటీవల ఆరోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ శనివారం పరామర్శించి దిగ్భ్రాంతిని వ్యక్తం చేయడం జరిగింది. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యంలో కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, టిఆర్ఎస్ నాయకులు సంధిలా భాస్కర్ గౌడ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్యను అదుపులోకి తీసుకున్న పోలీసులు



నవతెలంగాణ-బొమ్మలరామరం

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న రాస్తారోకోలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు బీర్ల అయిలయ్య ను పోలీసులు అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించారు. రాహుల్ గాంధీ గారిని పార్లమెంట్ లో వేటు వేయడం ఇది మోడీ ప్రభుత్వానికి దురాహంకారంగా యావత్ భారతదేశం చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దానవాత్ శంకర్ నాయక్, జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు మోహన్ బాబు నాయక్ ,ప్రతిభ రాజేష్ నాయక్ ,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అయినాల చైతన్య ,మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు వెలగల రాజయ్య, మండల పార్టీ నాయకులు ,వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**రాజాపేట:** రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు ను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ సురేందర్ రెడ్డి, డొంకెల భాస్కర్, టౌన్ ప్రెసిడెంట్ ఐరేని నవీన్ కుమార్ మంచాల వీరేశం, నర్సింలు, యాదగిరి , శ్రీకాంత్, రంగ నరేష్, విటల్ నాయక్ ,రాంజీ నాయక్, ఎర్రోళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరురూరల్ :** రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యునిగా అనర్హత వేటును వేయడం నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీప్రభుత్వ వేధింపు చర్యలకు పరాకాష్ట అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొల్లూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాహుల్ గాంధీ కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జూడో



యాత్ర నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వంలో వణుకు పుట్టించిందన్నారు. అందుకే ఎలాగైనా రాహుల్ గాంధీని ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేక దొంగ చాటుగా ఏకపక్షంగా పార్లమెంటు సభ్యునిగా అనర్హత వేటు వేసిందన్నారు .ఈ పాషవిక చర్యను దేశంలోని విపక్షాల పౌర సమాజం ఖండిచాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, మాజీ పాల సంఘం చైర్మన్ దశరథ ,మాజీ సర్పంచ్ శంకరయ్య ,గ్రామ శాఖ అధ్యక్షురాలు దీప, నాయకులు అంజయ్య ,బిక్షపతి ,గణేష్ ,యాదగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**రాజాపేట:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు అనే విషయం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్ శనివారం రాజపేటలో సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని తెలియజశారు. మోడీ నియంతృత్వానికి పరాకాష్ట లాంటిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంచాల వీరేశం, బెడిదే నరసింహులు, భూపతి యాదగిరి, రాంజీ నాయక్, విట్టల్ నాయక్, రంగా నరేష్ ,డొంకెన భాస్కర్, ఎర్రోళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగూడూర్ :**ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ మీద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెట్టిన కుట్ర పూరితమైన కేసులను వెంటనే ఎత్తివేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, అడ్వకేట్ జ్ఞాన సుందర్ డిమాండ్ శనివారం స్థానిక మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ పై కుట్ర పూరితమైన కేసులు పెట్టించి రెండు సంవత్సరాలు జైలు శిక్ష వేసినట్టుగా ఆ జిల్లా మీద ఒత్తిడి చేసి జడ్జెంట్ ప్రకటించడం అన్యాయమని అన్నారు. చట్టబద్ధత, క్రమబద్ధత లేని జడ్జిమెంట్ ను తప్పకుండా సుప్రీంకోర్టు కొట్టి వేస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ సభ్యత్వము రద్దవుతుందని బీజేపీ వర్గాలు ప్రచారం చేయడం అది జరగని పని అని అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ కుల మతాలకతీతంగా పనిచేస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ , గూడెపు పాండు , వల్లంబట్ల రవీందర్రావు , లింగాల నర్సిరెడ్డి , గూడపు నాగరాజు , చిత్తలూరి సోమన్న , బండి మధు , లింగమల్లు , మారిశెట్టి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ- ఆలేరుటౌన్

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటగండ్ల జగదీశ్‌రెడ్డిని ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పర్ శంకరయ్య ఆధ్వర్యంలో సహకార బ్యాంకు ఆత్మీయ సమ్మేళనంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆలేరు పట్టణ అభివృద్ధికి అధిక నిధులు మంజూరు కోరుతూ సహకరించాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ దాస్ సంతోష్, జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం



నవతెలంగాణ- రామన్నపేట

పౌష్టికాహారము తీసుకోవడం వల్లే ఆరోగ్యం మెరుగవుతుందని అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు చిరుధాన్యాలు, పండ్లు, ఆకుకూరలు పౌష్టికాహారం తిసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆమె సూచించారు. పోషకాలు పుష్కలంగా కల్గి ఉన్నా జొన్నలు, రాగులు, సజ్జలు లాంటి ఆహారాన్ని తీసుకోవాలని ఆమె తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థిని లకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు రాగి జావ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, అంగాన్ వాడీ టీచర్లు, ఎం లలిత, మణెమ్మ, జి లలిత, ఎం పుష్ప, ఎం రేణుక, ఎం సువర్ణ, బి కవిత, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**ఆలేరురూరల్:**ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామం గ్రామానికి చెందిన తిప్పబత్రి రాణి కి ఒక లక్ష 116 రూపాయల చెక్కును గ్రామ సర్పంచ్ శనివారం ఒంగల శ్రీశైలం గ్రామపంచాయతీ ముందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి నరేందర్ ,వార్డ్ సభ్యులు సబిస్తాన్ ,గ్రామ శాఖ సెక్రెటరీ జనరల్ ఇంద్రసేన, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి ,ఎస్సీ సెల్ కార్యదర్శి సుధాకర్, వీఆర్ఏ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్లు బదిలీ

**భువనగిరిరూరల్ :**పరిపాలనా విధులలో భాగంగా శనివారం కలెక్టర్ పమేలా సత్పతి కొంత మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నారాయణపురం తహసీల్దార్ సి హెచ్. శ్రీనివాసరాజును యాదగిరి గుట్ట తహసీల్దార్‌గా, యాదగిరిగుట్ట తహసీల్దార్ రాము భూక్యాను సెక్రటేరియట్‌లో రిపోర్టు చేయవలసిందిగా రిలీవ్ చేశారు. గుండాల తహసీల్దార్ జి. జ్యోతిని కలెక్టరేట్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా నియమించారు. సెక్రటేరియట్‌లో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న వి.శోభన్ బాబును గుండాల తహసీల్దార్‌గా నియమించారు. నారాయణపురం మండల నాయబ్ తహసీల్దార్ బి.పల్లవికి నారాయణ పురం తహసిల్దారుగా అదనపు బాధ్యతలు అప్పగించారు.



## ముస్లింలకు చెరుకు లక్ష్మి ఇఫ్తార్ విందు

**రామన్నపేట:**రంజాన్ మాసం తొలి రోజున హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మీ మండలంలోని ముస్లింలకు స్థానిక మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చారు. అనంతరం అందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ స్టేట్ సెక్రటరీ ఎస్.కె చాంద్, హంస ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ వరికుప్పల రామదాసు, ముంతాజ్ బేగం, బందెల అనిత, హసీనా బేగం, శారద, బి ప్రశాంతి, జి జ్యోతి, చాంద్ బి, మతీన బేగం, డి శోభ, హుస్నా బేగం పాల్గొన్నారు.

## బీజేపీ పాలనలో పరాకాష్టకు చేరిన నియంతృత్వం

**నవతెలంగాణ-పాలకవీడు**

రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం మోడీ ప్రభుత్వ నిరంకుషత్వానికి నిదర్శనమని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విమర్శించారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బీజేపీ మోడీ పాలనలో ప్రశ్నించే ప్రతిపక్షాలపై ఈడీ దాడులు, దర్యాప్తు సంస్థల దాడులను ఉపయోగించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు.తమ మాట వినని వారిపై తప్పుడు కేసులు బనయించడం ఈ ప్రభుత్వంలో సర్వసాధారణమైందన్నారు.సూరత్ కోర్టు రెండు సంవత్సరాలు జైలు శిక్ష రాహుల్ గాంధీకి విధించిందని దానితో పాటు నెలలోపు అభ్యంతరం ఉంటే పైకోర్టుకు పోవచ్చని తెలపడం దారుణమన్నారు.ఆయన పైకోర్టుకు పోవడానికి అవకాశం ఉన్నప్పటికీ నెల రోజులు వేచి చూడకుండా, 24 గంటల్లోపే తన రాజకీయ అధికారాన్ని ఉపయోగించి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం ఏంటని ప్రశ్నించారు.

## 27న ఆత్మీయ సమ్మేళనం

**నవతెలంగాణ-అర్వపల్లి**

ఈనెల 27న మండల కేంద్రంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ కోరారు.మండలకేంద్రంలో శనివారం బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీతరామలింగయ్య,ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ చైర్మెన్ చిల్లంచెర్ల విద్యాసాగర్, గ్రామశాఖ అధ్యక్షుడు కడారి నరేష్, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**నవతెలంగాణ-కోదాడరూరల్**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత అని ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని గుడిబండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సేవ్ సాయిల్ అవగాహనాసదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవగాహన కల్పించాలన్నారు.ప్లాస్టిక్, రసాయనిక ఎరువులు వినియోగం ఎక్కువ కావడం వల్ల భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గుతాయన్నారు.పర్యావరణానికి హాని కలిగించే వస్తువులను వినియోగించకుండా అందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు.సేంద్రీయ వ్యవసాయమే అందుకు మార్గమని రైతులను ఈ విషయంలో చైతన్యవంతులను చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మ మధుసూదన్, ప్రధానోపాధ్యాయురాలు సరిత,ఎస్‌బీఐ మేనేజర్ దినేష్‌కుమార్,సేవ్‌సాయిల్ నిర్వాహకులు శరత్,శెట్టి సూర్యప్రకాష్‌నాయుడు,సాయిశ్రీ, వర్ష లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సరైన పోషకాహారం అందించాలి

**నవతెలంగాణ-తుంగతుర్తి**

కిశోరబాలికలు,పిల్లలకు సరియైనపోషకాహారం అందించి, రక్తహీనతలోపం లేకుండా తీర్చిదిద్దేందుకు సంబంధిత అధికారులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సీడీపీఓ శ్రీజ అన్నారు.పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో పోషణపక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ శ్రీజ మాట్లాడారు.ఈ మేరకు విద్యార్థులు పాటించాల్సిన నియమాలపై, తీసుకోవాల్సిన పోషకాహారాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా, ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పిల్లలలోని హిమోగ్లోబిన్ పర్సంటేజ్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సైదమ్మ,కస్తూర్బా పాఠశాల ఎస్ఓ నాగలక్ష్మి, ఏఎన్ఎం భారతి,ల్యాబ్ టెక్నీషియన్ చొక్కయ్య,హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమయ్యచారి, అంగన్వాడీ టీచర్లు పద్మావతి, రేణుక, ఫాతిమాబేగం, సరిత, శ్రీదేవి, రామతార ఆశా కార్యకర్తలు రేణుక, సునీత పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందిన అన్ని వర్గాలు

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో మండలంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు.మండలపరిధిలోని చీదెళ్ళ, చెట్లముకుందాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో జరిగిన ఆ పార్టీ ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.అంతకుముందు మండలంలోని చెట్ల ముకుందాపురం నుండి మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెం వెళ్లే రోడ్డు మూడు కిలోమీటర్ల రోడ్డు మంత్రి నిధులతో మంజూరైన రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు.కొంతమంది ప్రతిపక్ష నాయకులు పనిగట్టుకొని బీఆర్ఎస్‌ను విమర్శిస్తున్నారన్నారు.జరిగిన అభివృద్ధి వారి కండ్లకు కనపడడం లేదా అని ప్రశ్నించారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్లే తెలంగాణ వెనకబడిందని, తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక విమర్శలు చేస్తుండడం తగదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి అంజయ్య, పీఏసీఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, ఎంపీటీసీ జూలకంటివెంకటరెడ్డి, పొదిల నాగార్జున, మిర్యాల వెంకటేశ్వర్లు, దంతాల వెంకన్న, ఆవులఅంజయ్య, కట్టెలవిజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలి

**నవతెలంగాణ-చివ్వెంల**

రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిద్దెల రాజేశ్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని చెరువులో సంఘం నేతలతో కలిసి జలదీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం వస్తే తమ బతుకులు బాగుపడతాయని వైకల్యాన్ని సైతం జయించి పాఠశాల మెట్లు ఎక్కలేని పరిస్థితిని సైతం జయించి డిగ్రీలు, పీజీలు పూర్తిచేసి రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ వైకల్యాన్ని సైతం ఎదురించి పోరాడామన్నారు.వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలన్నారు., రాష్ట్రంలో దుర్భరజీవితాలు గడుపుతున్న వికలాంగుల సమాజానికి దళితబంధు తరహాలోనే రూ.15 లక్షలతో వికలాంగులబంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.కులసంఘాల భవనాల మాదిరిగానే రాష్ట్ర రాజధాని కేంద్రంగా మరియు అన్ని జిల్లా కేంద్రాల్లో వికలాంగుల భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు.వారి పట్ల సీఎం కేసీఆర్ ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు మున్న మధుయాదవ్,మండల అధ్యక్షుడు కొల్లూరినాగరాజు, శివ, అశోక్, పావని,సరిత తదితరులు పాల్గొన్నారు.



# రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గం

**నవతెలంగాణ-చివ్వెంల**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేయడం దుర్మార్గమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్ననాయక్ మండిపడ్డారు.శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.అదానీ కుంభకోణంపై చర్చ జరగకుండా బీజేపీ అన్ని రకాల ప్రయత్నం చేస్తోందని.అందులో భాగంగానే రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేశారని ధ్వజమెత్తారు.దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్నారు.ప్రధాని మోడీ చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని, ఇలాంటి వైఖరి దుర్మార్గ మన్నారు.కోర్టు కూడా 30 రోజులు అప్పీల్‌కు టైం ఇచ్చిందని, అలాంటప్పుడు అనర్హత వేటు ఎందుకని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీకి తామంతా అండగా ఉంటామన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు చేసిన పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యాలను రాహుల్‌గాంధీ ఎండ గట్టారని.. దీనిని మోడీ జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. మోదీ కలియుగ నియంతలా వ్యవహరిస్తున్నారని, ప్రజలు ఆవిషయాన్ని గమనిస్తున్నారని తెలిపారు.

**తిరుమలగిరి** :కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేయడం తగదని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎల్సోజ్ రేష్ అన్నారు. శనివారం ఆయన తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ . అదానీ కుంభకోణంపై చర్చ జరగకుండా బీజేపీ అన్ని రకాల ప్రయత్నం చేస్తోందన్నారు.అందులో భాగంగానే రాహుల్‌పై అనర్హత అని ధ్వజమెత్తారు.

**నాగారం** :కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు



చివ్వెంలలో..

రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ జిల్లా నాయకులు జాజుల వీరయ్య అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కుతూ ప్రజా స్వామ్యాన్ని చంపి వేస్తుందన్నారు. అదాని, అంబానిలను కాపాడుకోవడం కోసమే రాహుల్‌గాంధీపై వేటు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఇలాంటి చర్యలకు పాల్పడడం రాజ్యాంగేతర శక్తులకు ఊతమివ్వడమేనన్నారు.మోడీని గద్దెదించేంత వరకు రాహుల్‌గాంధీ వెంట ఉంటామన్నారు.



## బీజేపీ తాటాకు చప్పుళ్లకు భయపడం

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

బీజేపీ తాటాకు చప్పుళ్ళకు ప్రజాస్వామ్యవాదులు బెదరరని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి విమర్శించారు.హాత్ సే హాత్ జోడో పాదయాత్ర మండలంలోని చీదెళ్ల, తంగెళ్లగుడెం గ్రామాల్లో శనివారం కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ, అమిత్‌షాల నియంతృత్వ పోకడలు మన దేశ ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయన్నారు.ప్రజా వ్యతిరేకబీజేపీ పాలనను వ్యతిరేకించి, దేశంలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించాలని పిలుపునిచ్చారు.రాహుల్‌గాంధీ దేశవ్యాప్త పర్యటన చేసి తిరుగులేని ప్రజానాయకునిగా అవతరించడం చూసి బీజేపీ శక్తులకు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు.అదాని, అంబానీలకు ప్రధానితో గల సంబంధాన్ని పార్లమెంట్‌లో ప్రశ్నిస్తున్న రాహుల్‌గాంధీని కుట్రలతో, అక్రమ కేసులో ఇరికించి పార్లమెంటు సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించడాన్ని ప్రజాస్వామ్యంలో చీకటిరోజుగా అభివర్ణించారు.మోడీ నియంతృత్వాన్ని ప్రశ్నిస్తున్న జర్నలిస్టులను, ప్రతిపక్షనాయకులను ముఖ్యంగా దళితవర్గాలను ఉక్కుపాదంతో అణగదొక్కు తున్నారన్నారు. ప్రశ్నించడమే నేరమైతే అందుకు రాహుల్‌గాంధీతో పాటు ప్రభుత్వ విధానాలను మళ్ళీ మళ్ళీ ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.కేంద్రప్రభుత్వ అవినీతిపాలనకు చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, యాట ఉపేందర్, సామసురేందర్‌రెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, సిద్ధు, యడ్ల వెంకటరెడ్డి, రణబోతు శ్రీనివాసరెడ్డి, కామళ్ళ లింగయ్య, జూలకంటి సుధాకర్‌రెడ్డి, జాన్‌రెడ్డి, సంకరమద్దినర్సిరెడ్డి, శేఖర్, పందుల వెంకటేశ్వర్లు, గుణగంటి యల్లయ్య వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సైదులు, గుర్వయ్య తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి సంతవేలం పాట

**నవతెలంగాణ-తుంగతుర్తి**

మండలకేంద్రంలోని తుంగతుర్తి గ్రామపంచాయతీ శ్రీశ్రీశ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణం ముందు ప్రతి సోమవారం నిర్వహించే వారాంతపు సంత వేలంపాట సోమవారం(27-03-2023) ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి బీమారెడ్డి తెలిపారు.వేలంపాట దారులు లక్ష రూపాయల నగదు చెల్లించి పాటలో పాల్గొనాలని సూచించారు. 11 గంటలు దాటిన తర్వాత పట్టాదారులకు అనుమతి ఇవ్వరని తెలిపారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గం

**నవతెలంగాణ-సూర్యాపేట**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేయడం దుర్మార్గమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుమ్మరికుంట్ల వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. అదానీ కుంభకోణంపై చర్చ జరగకుండా బీజేపీ అన్ని రకాల ప్రయత్నం చేస్తోందని తెలిపారు. అందులో భాగంగానే రాహుల్‌పై అనర్హత అని ధ్వజమెత్తారు. దేశం అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందన్నారు. ప్రధాని మోదీ చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఇలాంటి వైఖరి దుర్మార్గమని పేర్కొన్నారు. కోర్టు కూడా 30 రోజులు అప్పీల్‌కు టైం ఇచ్చిందని అలాంటప్పుడు అనర్హత వేటు ఎందుకని ప్రశ్నించారు.

## అనారోగ్యంతో అడ్లూరు సర్పంచ్ స్వరాజ్యం మృతి

**నవతెలంగాణ-కోదాడరూరల్**

మండలపరిధిలోని అడ్లురు గ్రామ సర్పంచ్ అంబడిపుడి స్వరాజ్యం(75) అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందారు.ఆయన మృతి పట్ల పలువురు నాయకులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో కూలీలు మృతి చెందడం బాధాకరం

**నవతెలంగాణ-కోదాడరూరల్**

రోడ్డు ప్రమాదంలో కూలీలు మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.శనివారం మునగాల మండలం ఆకుపాముల వద్ద రోడ్డు ప్రమాదంలో కూలీలు మృతి చెందడంతో ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వంతో మాట్లాడి ఆదుకుంటామన్నారు.కూలి చేసి బతుకుతున్న మహిళలు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు.గాయపడిన వారికి మెరుగైన చికిత్సను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే ఆయన హుటాహుటిన కోదాడ వైద్యశాలకు చేరుకున్నారు.పోస్టుమార్టం వంటి కార్యక్రమాలు త్వరగా పూర్తి చేసి మృతదేహాలను బంధువులకు అప్పగించాలని వైద్యులను ఆదేశించారు.

## యువత స్వయంఉపాధిపై రాణించాలి

**నవతెలంగాణ-సూర్యాపేట**

యువత స్వయంఉపాధిపై రాణించాలని డీసీఎంఎస్ చైర్మెన్ వట్టెజానయ్యయాదవ్ అన్నారు.జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన భానుపురి హలీం, బిర్యాని సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రంజాన్ మాసం ప్రారంభ సందర్భంగా ముస్లిం సోదరులకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు.స్వంత ఆలోచన ప్రజల అవసరాలు గుర్తించి వారి అవసరాలు తీర్చుటకు ఉపాధిని ఎంచుకోవడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం శక్తితో రాణించాలన్నారు. జిల్లా అయిన తర్వాత మంత్రి జగదీశ్‌రెడ్డి సహకారంతో సూర్యాపేట పట్టణం విస్తరిస్తుందని కొనియాడారు.కష్టమర్ల నమ్మకంతో వ్యాపారాలు నిర్వహిస్తూ లాభాల బాటలో పయనించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చాంద్ పాషా, హలీం సెంటర్ నిర్వాహకులు అబ్దుల్‌మజీద్, దాసోజు కౌశిక్, ఎద్దు వెంకటేష్, పాలకుర్తి సైదులు, రఫీ, జానీ,మహ్మద్‌మ్యూజిక్ పాల్గొన్నారు.



నవతెలంగాణ

## టీడీపీతోనే పేదలకు పథకాలు సాధ్యం

**నవతెలంగాణ-తుంగతుర్తి**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో నందమూరి తారకమారావు స్థాపించిన టీడీపీని నేడు తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ భువనగిరి పరిశీలకులు జీవన్ కుమార్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆకారపు రమేష్ పిలుపునిచ్చారు.శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆకారపు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు 1982న తెలుగుదేశం పార్టీని తెలంగాణ గడ్డపై హైదరాబాద్ నడిబొడ్డున స్థాపించి చైతన్య రథంపై సుడిగాలి పర్యటన చేసి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చారని అదే స్ఫూర్తితో నేడు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీని తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు.ప్రత్యేక రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు, నియామకాలతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందన్న ప్రజల ఆశలపై కేసీఆర్ కుటుంబం నీళ్లు చల్లిందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి, రాష్ట్ర తెలుగు రైతు మాజీ అధికార ప్రతినిధి ఎండి యాసిన్, రాష్ట్ర నాయకులు పాపినేని రమేష్, మోత్కూరు మండల అధ్యక్షుడు సూదగాని పాండు, మల్లయ్య శేఖర్ పాల్గొన్నారు.

**27న బేస్ బాల్, సాఫ్ట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్**

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

తెలంగాణ బేస్ బాల్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ బేస్ బాల్, సాఫ్ట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ ఈ నెల 27 న సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ పీజీ కళాశాలలో ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ అసోసియేషన్ అధ్యక్షులు చిర్ర మల్లేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బేస్ బాల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్వేత, బేస్ బాల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ కే.కృష్ణ హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణ బేస్ బాల్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ క్రీడాకారులందరూ పాల్గొని సీనియర్స్ సెలక్షన్ ట్రయల్స్‌ని విజయవంతం చేయాలని కోరారు. సెలెక్షన్ ట్రయిల్స్‌కు వచ్చే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.

## ప్రిలిమ్స్ పరీక్షకు ఉచిత శిక్షణ

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా నిరుద్యోగ అభ్యర్థులకు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కే. విజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 29వ తేదీలోగా టియస్ బిసి స్టడీ సర్కిల్, నల్లగొండ నందు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 8682220007 సంప్రదించాలని తెలిపారు.

## చిరుధాన్యాలు, ఆకులతో సంపూర్ణ ఆరోగ్యం

**నవతెలంగాణ-మాడుగులపల్లి**

మండలంలోని సీట్ల తండా గ్రామంలో శనివారం రోజు అంగన్వాడి కేంద్రంలో పోసిన పక్షంలో భాగంగా చిరుధాన్యాలు ఆకుకూరలు వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రజనీ పాల్గొని మాట్లాడారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, అంగన్వాడి టీచర్లు గీతా, సరిత, ఆయా సూర్యకుమారి, గ్రామస్తులు వాంకుడోత్ నాగేందర్, యాదగిరి, రమేష్, మంగళ శ్రీను, మేఘ్య, రవి, పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అమ్మితే చర్యలు

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

చిట్యాల పట్టణంలో సర్వే నెంబర్ 651 ప్రభుత్వ భూమిని శనివారం సర్వే చేసిన, సర్వే అధికారులు, రెవిన్యూ అధికారులు పారదర్శకంగా ఉన్నత అధికారులను నివేదిక ఇవ్వడంతో పాటు, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. సర్వే 651 లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయితునట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు చర్యలు తీసుకోకపోవడం శోసనియమన్నారు. ఈ విషయంలో ఇప్పటికే మంత్రి కేటీఆర్, జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## రాహుల్‌గాంధీపై అనర్హత వేటు సరికాదు

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీపై లోక్‌సభ సభ్యత్వ రద్దు చేయడం హేయమైన చర్యఅని కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్‌రెడ్డిలు అన్నారు. శనివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశ ప్రజల కోసం పోరాడే కాంగ్రెస్ పార్టీపైన మోడీ ప్రభుత్వం కక్ష పూర్తింగా వ్యవహరిస్తుందన్నారు. వెంటనే రాహుల్ గాంధీ పై వేసినటువంటి అర్హత వేటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఆర్.జగన్ నాయక్, ఏకుల సురేష్, కైసర్ ఖాన్ ,వి బక్కులు, మంగ్య నాయక్, శ్రీను, మోత్య నాయక్, ఖదీర్, కిషన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాకలితో అలమటిస్తున్న జీపీ కార్మికులు

**నవతెలంగాణ-మోతె**

గ్రామపంచాయతీ కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ నాయకులు నెమ్మాది వెంకటేశ్వర్లు విమర్శించారు.శనివారం జిల్లాకు చేరిన జన చైతన్య యాత్రలో భాగంగా రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు పీఆర్సీ తరహా వేతన ఒప్పందాన్ని ఇస్తామని 2021 సంవత్సరంలో ప్రభుత్వ ప్రకటించిన వేతనం పెంచలేదన్నారు.మున్సిపల్ కార్మికులకు రూ.15,600 వేతనం ఇస్తూ పంచాయతీ కార్మికులకు అట్టి వేతనం అమలు చేయకపోవడం విచారకరమన్నారు.2011లో జనాభా ప్రాతిపదికన 500 మంది జనాభాకు ఒక కార్మికుని నియమించి పనిచేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన 13 ఏండ్ల కాలంలో జనాభా పెరుగుతూ తమకు పనిభారంగా తయారైందన్నారు.ఆరేండ్ల నుండి విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించకుండా వేతనాలు నిర్ణయించకుండా తమతో వెట్టి చేయించుకుంటూ కాలయాపన చేస్తున్నారన్నారు.తమ సమస్యలను



ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు రాధాకృష్ణ, మోతే మండల నాయకులు చిట్యాల రవిచంద్ర,అయితబోయిన పరుశరాములు ఉన్నారు.

## కందుకూరి సోమయ్యకు విప్లవ జోహార్లు

**నవతెలంగాణ-తిరుమలగిరి**

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ హమాలీ యూనియన్ మాజీ అధ్యక్షుడు కందుకూరి సోమయ్య మృతదేహానికి బహుజన కార్మిక సంఘాల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్, తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ హమాలీ యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు హమాలీ వర్కర్స్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి విప్లవ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా బీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కొన్నేండ్లుగా సోమన్న హమాలీ యూనియన్ అధ్యక్షునిగా కొనసాగారన్నారు.తాను అధ్యక్షునిగా ఉంటూ కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందించి, ఎంతో శ్రమించి కార్మికుల హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు.సోమన్న మరణం కార్మికులకు తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ అధ్యక్షులు ఏనుగుల రామచంద్రు కార్యదర్శి చిప్పలపల్లియాదగిరి, ఏనుగుల వెంకన్న, దాస్,పరుశరాములు, రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## వినతిపత్రం అందజేత

**నవతెలంగాణ-మాడుగులపల్లి**

మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం సభకు హాజరైన మిర్యాలగూడ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావుకు మండలంలో పనిచేసే విలేకరులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని మాడుగులపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వల్లపు దాసు రమేష్, షేక్ రసూల్, దర్శనం రాంబాబు, దర్శనం శ్రీను, వల్లపు దాసు కిరణ్, చిట్యాల సైదులు, రామ్మూర్తి, సైదులు,రవి, చక్రపాణి, జగన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల ఆహారంపై అవగాహన

**మర్రిగూడ** :మర్రిగూడ మండలంలోని అజ్జాలపురం ఎర్రగండ్లపల్లి, అంతంపేట, శివన్నగూడ గ్రామాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో కూడిన ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ యశోద, పద్మ మాట్లాడారు. ఈ సందర్భంగా చిరుధాన్యలతో ఎగ్జిబిషన్ నిర్వహించి, చిరుధాన్యాలతో వంటలు తయారు చేసిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శివన్నగూడ సర్పంచ్ సబిత యాదగిరిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్‌లు, గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు సాధనకై సీపీఐ పాదయాత్ర

**నవతెలంగాణ-మునుగోడు**

ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైన మునుగోడు దేవరకొండ నియోజకవర్గాలకు సాగు తాగునీరు అందించే డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు సాధనకై ఏప్రిల్ 14 నుండి సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టే పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. శనివారం మునుగోడు సిపిఐ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ విభజన చట్టంలో కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. సాగు తాగునీరు సాధన కోసం డిండి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి పూర్తిచేసే బాధ్యత చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి బోలుగురి నరసింహ అధ్యక్షత వహించగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి, బచన గోని గాలయ్య, వెంకటేశ్వర్లు, గురిజ రామచంద్రం, చాపల శ్రీను, దుబ్బాక భాస్కర్, భిక్షంరెడ్డి, సతీష్, రమేష్, సురేష్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేయాలి

**నవతెలంగాణ-చివ్వెంల**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిఒక్కరికీ తెలియజేయాలని ఎంపీపీ ధరావత్‌కుమారిబాబునాయక్ అన్నారు.శనివారం ఆత్మీయసమ్మేళన కార్యక్రమంలో భాగంగా మొగ్గయ్య గూడెం, బీమ్లాతండా, చందుపట్ల, అక్కలదేవిగూడెం,జయరాంగుడితండా,పిల్లలజగ్గుతండా, బాద్యాతండా, పాశ్యానాయక్‌తండా,వట్టిఖమ్మం పహాడ్,సేవాలాల్‌తండాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు.పలు కార్యక్రమాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ భూక్యాసంజీవనాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మారినేనిసుధీర్‌రావు,మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, బీఆర్ఎస్ నాయకులు ధరావత్ బాబునాయక్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు భూక్యా నాగునాయక్, లచ్చీరాం నాయక్, మిర్యాలగోవిందరెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ వింత పాఠశాలలో ఎనీమియా ముక్త్ భారత్

**నవతెలంగాణ-నేరేడుచర్ల**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లలో ఎనీమియా ముక్త్ భారత్ "కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఆరిఫ్ ఆధ్వర్యంలో బాలికలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారుఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు మంచి పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే రక్తహీనత రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగయ్య, ఫార్మసిస్ట్ నాగరాజు ,ఎఎన్ ఎమ్ లు వరలక్ష్మి , సునీత పాల్గొన్నారు.

## కన్నతండ్రికి కొరివి పెట్టిన కూతురు

**నవతెలంగాణ-నూతనకల్**



కూతురే తన కన్నతండ్రికి కొడుకై కొరివి పెట్టిన సంఘటన మండలపరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది.ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన లింగాల యాకస్వామి చిన్ననెమిల ఎక్స్‌రోడ్‌లో సాయి సిద్ధార్థ ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేసుకుని అక్కడే నివాసం ఉంటున్నారు. కాగా ఏడాదిన్నర కింద మృతుని కుమారుడు సాయి సిద్ధార్థ మృతిచెందగా ఇప్పుడు ఉన్న కూతురే తన తండ్రికి కొడుకై కొరివి పెట్టాల్సి వచ్చింది.ఈ దృశ్యాన్ని చూసిన ప్రతిఒక్కరూ కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబానికి అండగా ఉండాల్సిన తండ్రి కొడుకులు ఇద్దరు కొద్ది కాలం తేడాతోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు దిక్కుతోచని అయోమయస్థితిని చూసి బంధుమిత్రులు కన్నీరు మున్నీరయ్యారు.

## ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ కలిగిఉండాలి

**నవతెలంగాణ-చండూర్**

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపార, వాణిజ్య సముదాయల వారందరూ ట్రేడ్ లైసెన్సును కలిగి ఉండలని చండూరు మున్సిపల్ కమిషనర్ ఎండీ. ఖాజా మొయిజుద్దిన్ చెప్పారు. శనివారం పలు వ్యాపారస్తులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా అనుమతి లేకుండా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని, వాణిజ్య సముదాయాలను సీజ్ కుడా చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ వ్యాపారస్తులు మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## పోషణ అభియాన్ కార్యక్రమం

**నవతెలంగాణ-చిట్యాల టౌన్**

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రోజా ఆధ్వర్యంలో శనివారం అన్న పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రోజా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జమాండ్ల జయమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, పందిరి గీతా రమేష్ ,జడల పూలమ్మ చిన్న మల్లయ్య, చిలువేరు మౌనిక శేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధు మతి, ఉపాధ్యాయినీలు అపర్ణ, అరుణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి, పుష్పావతి, వరమ్మ, ఆయాలు గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# వర్గీకరణ చేయకపోతే బీజేపీని రాజకీయంగా బొంద పెడతాం

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్

నవతెలంగాణ- ఆలేరు టౌన్

ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బీజేపీని రాజకీయంగా బొంద పెడతామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ అన్నారు.ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం భూపాల పట్టణంలో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ సంగ్రామ పాదయాత్ర బృందం 20 రోజు శనివారం ఆలేరు పట్టణ కేంద్రానికి చేరుకుంది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు సంపూర్ణ మెజార్టీ ఉన్నప్పటికీ చేయడం లేదన్నారు. వర్గీకరణపై ఇచ్చిన మాటను, చేసిన తీర్మానాలను బీజేపీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ మాదిగల సంగ్రామ యాత్ర 20వ రోజుకు చేరుకుందని తెలిపారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి నలగొండ జిల్లా ఇన్చార్జి కందుకూరు సోమయ్య , సోషలిస్ట్ పార్టీ భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి, మంద శంకర్ ,పొలిటి బ్యూరో సభ్యులు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దుబ్బా రామకృష్ణ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటిక దేవేందర్, ఆలేరు మండల కన్వీనర్ గూడెపు మధు సంఘీభావం ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో పాదయాత్ర బృందం ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణాకర్ , ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర ముఖేష్ , మాల్గా స్టూడెంట్ ఫెడరేషన్ ములుగు జిల్లా కన్వీనర్ చేతన్, గుగ్గిళ్ళ సురేష్ , వాసంపల్లి ఈశ్వర్ విజయ్ , రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వినయ్ భాను రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ నగేష్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఇటీవల హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన బొమ్మలరామారానికి చెందిన కర్నల్ వినయ్ భాను రెడ్డి కుటుంబాన్ని శనివారం జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ పరామర్శించారు. పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు గర్భిణులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

రామకృష్ణ మఠం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో సంఘమిత్ర సేవాసమితి, శ్రీ రామకృష్ణ విద్యాలయం సౌజన్యంతో ఆలేరు పట్టణంలో ఆదివారం శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఉదయం 10.గంటలకు మండలంలోని గర్భిణులకు అవగాహనా సదస్సు "ఆర్య జనని" కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ బండిరాజుల శంకర్, పబ్లిక్ హెల్త్ అధికారిని పెద్దలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలకు తరలిన నాయకులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బీజేపీ నేతృత్వంలో చేపడుతున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో మార్చి 25 నుండి 27 వరకు జరిగేఐ ఎఫ్‌టియు రాష్ట్ర 9 వ,మహాసభ లకు ఆలేరు పట్టణం నుండి శనివారం మంచిర్యాలకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ . జనార్ధన్ నేతృత్వంలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కొంగర సాయిరాం, గడ్డం యాదగిరి, నాయిని మైసయ్య, తోకల నర్సింహులు, కర్రె బాలయ్య,జహంగీర్, కరుణాకర్,బాలయ్య,గుర్రం మల్లేష్,పాండు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ- రాజాపేట

ఆరుట్ల ఫౌండేషన్ సేవలు అభినందనీయమని నర్సాపురం సర్పంచ్ గోపిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నరసాపురంలో గ్రామపంచాయతీ వద్ద వృద్ధులకు 75 మందికి చేతి కర్రలు పంపిణీ చేయడం జరిగింది. వృద్ధులకే కాకుండా యువకులకు కంప్యూటర్ రంగంలో శిక్షణ ఇవ్వడం, మహిళా యువతకు టైలరింగ్ లో శిక్షణ ఇవ్వడం లాంటి సేవలు చేస్తున్న ఆరుట్ల ఫౌండేషన్ ఇంకా ఎన్నో సేవలు చేయాలని చేసి ప్రజల మనలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సుశీల దేవి, మమత, శ్రీను, శ్రీధర్ సిపిఐ నాయకులు చిగుళ్ల లింగం, రామిడి దేశాయ్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీలో చినుకు పడితే చిత్తడే

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపాలిటీలో చినుకు పడితే చాలు, ప్రధాన రహదారి వెంట నీరు నిలిచి చిత్తడిగా తయారవుతుంది. రైల్వే గేట్, బహదూర్ పేట చౌరస్తా పట్టణంలో పోలీస్ స్టేషన్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా బస్టాండ్ వరకు డ్రెయినేజీ లేక వర్షం కురిసినప్పుడు నీరు నిలిచిపోతుంది. దీనివలన ద్విచక్ర వాహనదారులు పాదచారులు రోడ్డుపై నడవాలంటే జంకుతున్నారు. బస్టాండ్ సమీపంలోని మటన్ షాప్ ల వద్ద, బీసీ కాలనీ బస్టాండ్ వాగు వైపు వెళ్లే ఇరువైపులా రోడ్డు బుడదమయంతో నీరు నిలిచి అందవికరంగా తయారైంది.వర్షపు నీటిపై నుంచి భారీ వాహనాలు వెళ్లినప్పుడు అటుగా వెళుతున్న ప్రజలపై బురద నీరు చిట్టుతూ, ద్విచక్ర వాదారులు జారిపడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా కొందరు దుకాణదారులు ఇష్టానుసారంగా మట్టి పోయడం వల్ల వర్షపు నీరు డ్రెయినేజీలోకి వెళ్లలేని పరిస్థితి తయారైంది. కోర్టు దగ్గర బీసీ కాలనీ ప్రాంతంలో డ్రైనేజీ పై మట్టి పోయడంతో డ్రెయినేజీ కనిపించకుండా పోయిందని, గతంలో మున్సిపాలిటీ వారు మట్టిని తొలగించిన తిరిగి మళ్లీ యధాతథంగా మట్టిపోసి మున్సిపాలిటీ నిబంధనలు అధికమిస్తున్నారని ప్రజలు చర్చిస్తున్నారు. ఈ విషయాన్ని మున్సిపాలిటీ వారు చూసి చూడనట్టుగా వదిలేయడం ఎడ్డూరంగా ఉందంటున్నారు. తేలికపాటి వర్షాలకు ఇలా అయితే భారీ వర్షాలు కురిసినప్పుడు రోడ్డు మొత్తం నీటితో నిండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. రోడ్డుపై నీరు నిలవడం వల్ల రోడ్డు కూడా డ్యామేజీ అయ్యి భారీ గోతులు ఏర్పడే అవకాశం ఉంటుంది. ఇకనైనా రోడ్డును పరిశీలించి, రోడ్డు నుండి డ్రెయినేజీ వరకు సమాంతరంగా సిసి వేయడం వల్ల సమస్య తలెత్తకుండా ఉంటుందని ప్రజలు అధికారులను కోరుతున్నారు. పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ వరకు ప్రధాన రహదారి గుండా డ్రెయినేజీ నిర్మించాలని, తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

**రోడ్డుకిరువైపులా పాదచర్లకు సీసీరోడ్డు ఏర్పాటు చేయాలి**

స్థానికులు వెలగల కృష్ణమూర్తి పురపాలక సంఘంలో ప్రధాన రహదారి రోడ్డు కి ఇరువైపులా అధికారులు పాఠశాలలకు ద్విచక్ర వాహనదారులు సౌకర్యార్థం సిసి రోడ్డు ఏర్పాటు చేయాలి. వర్షం నీరు రోడ్డుకు ఇరువైపులా నిల్వకుండా, నిలిచిన వర్షం నీరును ప్రధాన డ్రైనేజీలో కలిసేలా తగు నిర్మాణ పనులు చేపట్టాలి.

**రోడ్డు కిరువైపులా పార్కింగ్ను సమాంతరంగా సరి చేయాలి**

**స్థానికులు బందెల సుభాష్**

ఆలేరు పురపాలక సంఘం ఏర్పడినప్పటికీ పరిస్థితులు మాత్రం మేజర్ గ్రామపంచాయతీ పాలనలో ఉన్నట్టుగానే ఉన్నాయి. మెయిన్ రోడ్డుకి ఇరువైపులా మట్టి తేలుతూ రోడ్డు మధ్యలోకి వస్తుంది .అధికారులు మాత్రం దీన్ని పట్టించుకోవడం లేదు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారు. ప్రజలు మాత్రం పురపాలక సంఘం స్థాయి పన్నులు చెల్లిస్తూ ఉన్నారు.

# గ్రామాలభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం



● ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

దేశంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి తెలంగాణలో కేసీఆర్ పాలనలో కొనసాగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని దండు మల్కాపురం, ఖైతపురం, ఎల్లంబావి, తూప్రాన్ పేట గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాకే అభివృద్ధి జరగుతుందనీ అన్నారు.గ్రామాల్లో డ్రైనేజీ, సీసీ రోడ్ల లాంటి అనేక పనులతో పాటు పారిశుద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఇంటింటికీ తాగు నీరు అందిచిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు యాదగిరి,కొండయ్య,జంగయ్య, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్,నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భూ నిర్వాసితుల అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ- యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం లప్ప నాయక్ తండ బస్వాపూర్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న గ్రామస్తులు శనివారం అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తో పాటు, ఇళ్ల నష్టపరిహారం, భూమి నష్టపరిహారం తోపాటు దాతరపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 294 సర్వే నెంబర్ లో లేఅవుట్ చేసి ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంక్యా నాయక్, బంజారా సంఘం రాష్ట్ర నాయకులు గోపి నాయక్, మోహన్, దసిరం నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ స్కాలర్స్ సెరిమనీ డే

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని డివైన్ మెర్సీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో శనివారం లిటిల్ స్కాలర్స్ సెరిమనీ ( గ్రాడ్యుయేషన్ డే ) చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యకమానికి డివైన్ మెర్సీ హై స్కూల్ ప్రెసిడెంట్ రెవరెండ్ డాక్టర్ ఆరోగ్య రాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న పిల్లలకోసం ఇలా పండుగలా లిటిల్ స్కాలర్స్ డే నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలానే జరుపుకోవాలని తెలిపారు. పాఠశాల కరెస్పాండంట్ రెవరెండ్ ఫాదర్ హెర్మాన్స్ రాజ్ యూకేజి లిటిల్ స్టార్స్ ఎంతో ఆనందంగా సంతోషంగా వాళ్ళ ప్రీ ప్రైమరీ కోర్స్ ముగించుకొని ప్రైమరీ కోర్స్‌లోకి ప్రవేశ్నించడాన్ని, దాని ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డివైన్ మెర్సీ స్కూల్స్ పహిల్ కాలనీ పారిశ్ ప్రీస్ట్ ఫాదర్ ఆంద్రయ్యా, సెయింట్ జోసెఫ్స్ హై స్కూల్ కరెస్పాండంట్ సిస్టర్ ప్రభావతి, ప్రిన్సిపాల్ సిస్టర్ సుందరి, డివైన్ మెర్సీ స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనదారులకు ప్రాణాపాయంగా మారిన

**మూగజీవాలు తరలింపు**

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని కొత్తగూడెం గ్రామ సమీపంలో గల అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై విడిది హొటల్ సమీపంలో శనివారం అందాజ ఉదయం 9:30 గంటలకు కేతావత్ నరసింహ, నేతాల అంజయ్య అనే వ్యక్తులు దాదాపు 600 ఆవుల మందను రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికుల ప్రాణమునకు హాని ఏర్పడే విధంగా ప్రయాణికులకు గాయాలు అయ్యే విధంగా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా నడిరోడ్డుపై ఆవుల మందును కొట్టుకొని వెళ్తున్నారని మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న జి శ్రీనివాస్ రెడ్డి పిసి 2308 ఫిర్యాదు మేరకు ఎస్సై కే నరేష్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నవతెలంగాణ

## ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

సూర్యాపేట జిల్లాలోని చివ్వెంలా బీసీ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయకపోవడాన్ని నిరసిస్తూ బీసీ విద్యార్థి సంఘం, యువజన సంఘం సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోకులు మాట్లాడారు. అధికారులు అద్దె బిల్డింగుల యాజమాన్యాలు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి పాడుబడ్డ డైరీ ఫామ్‌లు, పురాతన బిల్డింగులను అద్దెకు తీసుకొని విద్యార్థుల ప్రాణాలను గాలిలో కలిపేస్తున్నారని ఆరోపించారు. బీసీ పిల్లల ప్రాణాలంటే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అంత అలసత్వం ఎందుకని తక్షణమే స్పందించి ఒక్కో కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియాను తక్షణమే చెల్లించడంతోపాటు వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించాలన్నారు. లేనిపక్షంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెక్రటరీ ఛాంబర్‌ను వేలాది మంది విద్యార్థులతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలగాని వెంకటేష్ గౌడ్, యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఆర్లపూడి శ్రీనివాస్, ఎస్.కె గౌస్ భాయ్, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**నవతెలంగాణ-మర్రిగూడ**

తెలంగాణ రాష్ట్రంలో 2023 సాధారణ ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పడుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని భారతి గార్డెన్‌లో నిర్వహించిన నాంపల్లి, మర్రిగూడ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు పర్యాయాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ న మర్రిగూడ మండలం, రెండో తేదీన నాంపల్లి మండలంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జెడ్పిటిసిలు పాశం సురేందర్ రెడ్డి, ఏవి రెడ్డి,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య, రైతుబంధు సమితి కన్వీనర్లు బచ్చు రామకృష్ణ, ఏడు దొడ్ల రవీందర్ రెడ్డి, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లపంగి నరసింహ,ఎప్ ఎస్ సి ఎస్ చైర్మన్ బాలం నరసింహ, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, టిఆర్ఎస్ మండల జిల్లా నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ దిష్టిబొమ్మ దహనం

**నవతెలంగాణ-నకిరేకల్**




రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటాన్ని నిరసిస్తూ శనివారం కాంగ్రెస్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై అనురాధ ప్రకటించిన రోజు చీకటి రోజు అని పేర్కొన్నారు. కోర్టు తీర్పు వచ్చాక బెయిల్ ఇచ్చి 30 రోజుల గడువిచ్చిన కూడా 24 గంటలు గడవకముందే అన్నరాత వేటు వేయడం దుర్మార్గమన్నారు వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య , దైద స్వప్న, నాయకులు కంపసాటి శ్రీనివాస్, ముద్దం విజయ్, ఎండి యూసుఫ్, రాజశేఖర్, దేవిక, ధనమ్మ, ఒంటెపాక సతీష్ పాల్గొన్నారు.

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి ఆధ్వర్యంలో..**

రాహుల్ గాంధీకి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసినందుకు నిరసనగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గం ఇన్చార్జి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పన్నాల రాఘవరెడ్డి, రాచకొండ లింగయ్య, లింగాల వెంకన్న, గుండా జలంధర్ రెడ్డి, యాస కరుణాకర్ రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

**చిట్యాలటౌన్** :నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా రాహుల్ గాంధీని పార్లమెంటు నుండి తొలగించడాన్ని నిరసిస్తూ చిట్యాల కనకదుర్గ సెంటర్లో కాంగ్రెస్ మండల నాయకులు కందాటి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద కాపర్తి, చిన్న కాపర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి ,బోయపల్లి వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు గంగారపు గణేష్ ,ముప్పాముత్తిరెడ్డి, బోడ శ్రీనివాసులు, దామనూరి సైదులు ,కొల్లేటి శ్రీకాంత్, పబ్బు జగదీష్ గౌడ్ ,జనపాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.




**నార్కట్‌పల్లి** :కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీపై ఎంపీగా అనర్హత వేటును ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ దగ్గర రాస్తారోకో నిర్వహించి మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఐతరాజు యాదయ్య, సర్పంచులు కొమ్మనబోయిన మల్లేష్, నూకల శంకర్, ఉప సర్పంచులు వడ్డే భూపాల్‌రెడ్డి, జక్కలి పరమేష్, జలంధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రజ్ఞాపూరం సత్యనారాయణ, పసునూరి కోటయ్య, జెర్రిపోతుల భరత్, మామిడి సుధాకర్‌రెడ్డి, బైరోజు వెంకటాచారి, బొడిగె స్వామి, మేడబోయిన బాలు, మేడి నవీన్, షరీఫ్, సూర ఆంజనేయులు, బింగి శీను కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ** : ఓటు అనే ఆయుధంతో బీజేపీ పాలనకు బుద్ధి చెప్పాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అజారుద్దీన్ అన్నారు. రాహుల్ గాంధీ సభ్యత్వాని రద్దు చేయడాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం నార్కెట్‌పల్లి అద్దంకి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. సభ్యత్వ రద్దును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ నాయుడు, చంటి, సతీష్ నాయుడు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**నవతెలంగాణ-దేవరకొండ**



పట్టణంలో పారిశుధ్య నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని మున్సిపాలిటీ నూతనంగా కొనుగోలు చేసిన ట్రాక్టర్లను, ట్రాలీ ఆటోలను, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ మున్సిపాలిటీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ప్రణాళిక బద్ధంగా పారిశుధ్య పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ ఛైర్మెన్ రహత్ అలీ, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు హనుమంతు వెంకటేష్‌గౌడ్, వీరమోని అంజిగౌడ్, పొన్నబోయిన భూదేవి సైదులు, మహమ్మద్ రైస్, మూడవత్ జయప్రకాష్ నారాయణ, తస్కిన్ సుల్తానా, శ్రీవాణి ప్రదీప్, పున్న అమరావతి శ్రీనివాసు, నేతాల భాగ్యమ్మ శ్రీను, గాజుల మురళి, జింకల లింగయ్య, ఏఈ రాజు, నాయకులు వేముల రాజు, బొడ్డు పల్లి కృష్ణ, ఇలియాస్, బాబా, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**నవతెలంగాణ-నాంపల్లి**

నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన నల్లవెల్లి సుందర్ కూతురు బ్లెస్సి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై నిమ్స్ ఆస్పత్రిలో ప్రాణప్రాయ స్థితిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ.1 లక్ష ఆర్థిక సాయం బీజేపీ జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, నాంపల్లి మండల నాయకులు పూల వెంకటయ్య పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ద్వారా అందజేశారు. అదేవిధంగా బచ్చనబోయిన కృష్ణ యాదవ్ పదివేల రూపాయలు అందజేశారు. డాక్టర్లను కలిసి చికిత్స పొందుతున్న పాప ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జంపాల సైదులు, రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి ఉపసర్పంచ్ నాగేష్, బిజెపి నాయకులు వట్టికోటి యాదయ్య,పోలగోని సత్తయ్య, వట్టికోటి అంజి, పాండు, కడారి స్వామి, జట్టబోయిన నాగరాజు, పి. జగన్,నాగేష్ ఉన్నారు.

**చిట్యాలటౌన్** : ప్రయివేట్ ఎలక్ట్రీషన్ యూనియన్ నార్కట్‌పల్లి మండల మాజీ అధ్యక్షులు అయిన బత్తిని రవిగౌడ్ ప్రమాదవశాత్తు కింద పడి వెన్నుముకకి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయనను చిట్యాల మండల యూనియన్ సభ్యులు, నాయకులు కలిసి పరామర్శించి పదిహేను వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్యాల మండల గౌరవ అధ్యక్షులు బెల్లి యాదయ్య, రాష్ట్ర గౌరవ సలహాదారులు ఖమ్మంపాటి నర్సింహ్మా, జిల్లా ఉపాధ్యక్షులు బరాల స్వామి, మండల అధ్యక్షులు దేశపాక యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి ఉయ్యాల శివ, గౌరవ సలహాదారులు తాడురీ చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## గృహనిర్బంధం నియంత పాలనకు నిదర్శనం

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

టీఎస్పీఎస్సీ వైఫల్యాలను ఎండగడుతున్న మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ అద్దంకి దయాకర్‌ను గత మూడు రోజులుగా గృహ నిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది దొర నియంత్రణ పాలనకు నిదర్శనమని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ సభ్యులు గోలి సైదులు పేర్కొన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని మాల మహానాడు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రజాసంఘాల నాయకులను, ప్రతిపక్షాలపై తెలంగాణ ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని ఆరోపించారు. ప్రభుత్వం నియంత ధోరణిని విడనాడాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకొక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు బోగరి విజయకుమార్, మేడిపల్లి లక్ష్మణ్, లింగస్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్

**నవతెలంగాణ-పెద్దవూర**

అనుముల అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిది లోని పెద్దవూర మండలం చలకుర్తి సెక్టార్ నాయినవాని కుంటలో అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం జాతీయ పోషణ పక్షం సందర్భంగా సూపర్ వైజర్ గౌసియాబేగం పలురకాల కూరగాయలు పండ్లు ఆకుకూరలు చిరుదాన్యాలు ప్రదర్శన ఏర్పాట్లుచేశారు. అనంతరం లబ్ధిదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ నారాయణమ్మ, అంజమ్మ, ఆయాలు శౌరి, ఆదెమ్మ లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాహుల్‌పై వేటు అప్రజాస్వామికం

**మాడుగులపల్లి** : రాహూల్ గాంధీపైన అనర్హత వేటు అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, వేములపల్లి సింగిల్ విండో డైరెక్టర్ బట్టు మాధవరెడ్డి,ఎరుకల ఎంకన్న, అశోక్, నాగిరెడ్డి,మోహన్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానోత్సవం

**నల్లగొండ కలెక్టరేట్** : స్థానిక ఎన్జీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ నెహ్రూ యువ కేంద్ర, మినిస్ట్రీ ఆఫ్ ద యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సులలో 30 రోజుల పాటు సర్టిఫికెట్ కోర్స్ నిర్వహించారు. కోర్సు పూర్తి చేసుకున్న 31 మంది విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఘన శ్యామ్ శనివారం సర్టిఫికెట్లను అందజేశారు. కోర్సులో మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కోర్సును నిర్వహించిన తెలుగుశాఖ అధ్యాపకురాలు డాక్టర్ ఎన్.దీపికని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ ఘనశ్యామ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసన్నకుమార్, నెహ్రూ యువ కేంద్ర డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, గ్రంథ పాలకులు డాక్టర్ దుర్గాప్రసాద్, తెలుగు శాఖ అధ్యక్షులు తండుకృష్ణయ్య, రవీందర్‌రెడ్డి, డాక్టర్ వీవీ. సుబ్బారావు, ఎస్పీ వెంకట రమణ, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్యూటర్ పోస్టులకు దరఖాస్తులు

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

నల్లగొండ మెడికల్ కళాశాలలో కాంటాక్ట్ ప్రాతిపదికన వివిధ విభాగాలలో ట్యూటర్లుగా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జీఎంసీ వెబ్‌సైట్‌లో దరఖాస్తులను పొంది ఏప్రిల్ 1వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ప్రిన్సిపాల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల నల్లగొండలో అందజేయాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ 10వ తేదీన ఉదయం 11 గంటలకు మెడికల్ కళాశాలలో ఇంటర్వ్యూలో నిర్వహించనునట్లు తెలిపారు.

## నిరుద్యోగ యువత అనుకున్న లక్ష్యాలను సాధించాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి

**నవతెలంగాణ-నల్లగొండ**

నిరుద్యోగ యువత అనుకున్న లక్ష్యాలను సాధించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహరెడ్డి అన్నారు. హెచ్ఐపీ హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోలీస్ వారి సౌజన్యంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి సహకారంతో ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఫైనల్ ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల కోసం శనివారం పట్టణంలోని బీట్ మార్కెట్‌లో మోడల్ పరీక్షను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఉద్యోగాలను సాధించడం కోసం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చదువుకునే వారికి కష్టాలు..చదువును కోనే వారికి సుఖాలు దక్కుతున్నాయని ఆరోపించారు. స్వయం ప్రతిపత్తితో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో అనర్హులు, అసమర్థులతో కమిటీ వేశారని విమర్శించారు. పేపర్ లీకేజితో తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. యువత మోడల్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగులకు మోడల్ పరీక్షతో పాటు మోటివేటర్ ఆకెళ్ళ రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. నిరుద్యోగులు వీటిని సద్వినియోగం చేసుకొని తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు.

**రాహుల్ గాంధీపై అనర్హత వేటుపట్ల ఖండన**

ఏఐసీసీ నేత, ఎంపీ రాహుల్ గాంధీపై పార్లమెంట్‌లో అనర్హత వేటును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహరెడ్డి తీవ్రంగా ఖండించారు. దేశానికి ఇది చీకటి రోజు అన్నారు. దీనిపై బీజేపీ వ్యతిరేక శక్తులను ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.

## 27న జాబ్ మేళా

**నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్**

నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకై ఈనెల 27న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో జాబ్ మేళాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎన్. పద్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదివి, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు గల నిరుద్యోగులు బయోడేటా తో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లతో సూచించిన తేదీన ఇంటర్వ్యూలకు హాజరు కావాలని పేర్కొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రాంగణంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ విద్యా సంవత్సరం 5వ తరగతిని విజయవంతంగా పూర్తి చేసుకొని తదుపరి విద్యా సంవత్సరంలో పై తరగతికి ప్రవేశిస్తున్న సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రముఖ దంత వైద్య నిపుణులు కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ చదువులో ఒక మెట్టు పైకి ఎక్కుతున్నారు కనుక ఈ తరుణంలో వాళ్ళల్లో ఒక లక్ష్యం ఏర్పడి, ఆ లక్ష్య సాధన కోసం ఇప్పటి నుండే సాధన చెయ్యడం అలవడుతుందన్నారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, యాంకరింగ్ విధానం పలువురిని ఆకట్టుకున్నాయి. తదనంతరం 5వ తరగతిని ముగించుకుంటున్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికేట్‌లను ప్రదానం చేశారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ కేకే.జయ రాజన్ మెమోంటోతో సత్కరించారు.